## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِيْنَ عَمِلُوا السَّيِّاٰتِ ثُمَّ تَابُوْا مِنْۢ بَعْدِهَا وَاٰمَنُوْٓا ۡ اِنَّ رَبَّكَ مِنْۢ بَعْدِهَا لَغَفُوْرٌ رَّحِيْمٌ ○

**అనువాదం:** దుష్కార్యములు చేసి, తరువాత పశ్చత్తప్తులై క్షమాపణ గోరి, విశ్వాసమును అవలంభించిన వారికి నీ ప్రభువు దీని తరువాత కూడ సర్వ ప్రదాత, పరమ కారుణ్య మూర్తి.

**(ఆరాఫ్: 154).**


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

www.akhbarbadrqadian.in

సంపుటి: **7**

సంచిక : **38**

వార్షిక చందా 600/-రూ॥

**22 సెప్టెంబర్ 2022 క్రీ, శ. 25 సఫర్ 1444 హి,ఖ. 22 తబూఖ్ 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمْرِهٖ وَاَمْرِهٖ۔

ఖుర్ఆన్ షరీఫ్‌ను మధుర కంఠంతో, రాగాలాపనతో పారాయణం చేయడం కూడ మంచిదే. కాని ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేయుట యొక్క ముఖ్యోద్దేశం, ఆయా బోధనల ఆకాంక్షలను, భావాలను అర్థం చేసుకోవడం. అప్పుడే మానవుడు తనలో ఒక మార్పును కల్గించుకోగలడు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలు:**

పవిత్ర ఖుర్ఆన్ యొక్క ముఖ్యోద్దేశం, ఆవశ్యకత ప్రపంచానికి ధార్మికతతో కూడిన బోధనలు నేర్పించడం. దానిని ఆధారం చేసుకొనియే ప్రజలు మార్గదర్శన లక్ష్యాన్ని చేరుకోగలరు. ఇప్పుడు ఈ సూక్తిలో ధార్మికతకు చెందిన మూడు స్థాయిలను గూర్చి పేర్కొనడం జరిగింది. అల్లజీన యూఉమినూన బిల్ ఘైబి వ యుఖీమూన స్సలాత వ మిమ్మా రజఖ్‌నాహుం యున్ఫిఖూన్ (బఖ్రాహ్: 4) ప్రజలు ఖుర్ఆన్ షరీఫ్‌ను రామచిలుక వలే అర్థం చేసుకోకుండానే, గ్రహించ కుండానే పారాయణం చేస్తుంటారు. ఉదా॥ ఒక పండితుడు అడ్డదిడ్డంగా మంత్రాలు చదివినట్లుగా చదువుకుంటూ పోతుంటారు. నిజానికి ఆ మంత్రాల భావం పండితుడికి తెలియదు. ఏమి చదువుతున్నాడో వింటున్న జనాలకు అర్థం కాదు. ఖుర్ఆన్ షరీఫ్‌ను కూడ నేడు ఈ విధముగానే పారాయణం చేస్తున్నారు. రెండు మూడు భాగాలను చదువుతుంటారు. కాని ఏమి చదివారో అర్థం చేసుకోరు. ఎక్కువలో ఎక్కువగా మధురమైన కంఠంతో రాగాలాపనతో చదువుతుంటారు. ఖాఫ్ మరియు అయిన్ అనే పదాలను బాగుగా ఉచ్చరిస్తుంటారు. ఖుర్ఆన్ షరీఫ్‌ను మధుర కంఠంతో, రాగాలాపనతో పారాయణం చేయడం కూడ మంచిదే. కాని ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేయుట యొక్క ముఖ్యోద్దేశం, ఆయా బోధనల ఆకాంక్షలను, భావాలను అర్థం చేసుకోవడం. అప్పుడే మానవుడు తనలో ఒక మార్పును కల్గించుకోగలడు. (మల్ఫూజాత్ సంపుటి1, పుట387, ప్రచురణ ఖాదియాన్, 2018)

ప్రాపంచికతలో మునిగిపోవడం వలన మానవుడు దేవున్నిఆరాధించలేడని కొందరు భావిస్తుంటారు....
ఇస్లాం ప్రాపంచికతను వీడమని ఆదేశించలేదు. పైగా ప్రాపంచిక కార్యములలో కూడ భాగస్వాములై ప్రాపంచికులను సంస్కరించుము అని ఆదేశించింది. ఒకవేళ పుణ్యాత్ములను ప్రపంచం నుండి వేరు చేసినచో ప్రపంచీకుల సంస్కరణ సాధ్యం కాదనేది నగ్న సత్యం.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు అన్నహల్ అధ్యాయపు 100వ సూక్తి ఇన్నహు లైస లహు సుల్‌తానున్ అల ల్లజీన ఆమనూ వ అలారబ్బిహిం యతవక్కలూన్ అనువాదం: విశ్వసించి తమ ప్రభువునే నమ్ముకొనిన వారిపై నిశ్చయముగా అతనికెట్టి అధికారము యుండదు ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

ప్రాపంచికతలో మునిగిపోవడం వలన మానవుడు దేవున్నిఆరాధించలేడని కొందరు భావిస్తుంటారు. ఈ విషయాన్నే హజ్రత్ మసీహ్ ను ఆధారం చేసుకొని ఇంజీల్ ఈ విధముగా పొందుపర్చడం జరిగింది:

(1)ధనవంతుడు దేవుని సామ్రాజ్యంలోకి ప్రవేశించడం కన్న ఒంటె సూది రంధ్రంలో నుండి బయటికి రావడం సులువుగా ఉంటుంది. (మత్తి భాగం 19, వచనం 24)

(2) ధనవంతులు దేవుని సామ్రాజ్యంలోకి ప్రవేశించడం చాలా కష్టతరమగును. అందుకు కారణం ధనవంతులు దేవుని సామ్రాజ్యంలోకి ప్రవేశించడం కంటే ఒంటె సూది రంధ్రంలో నుండి బయటికి రావడం సులువుగా ఉండును. (లూఖా బాగం 18, వచనం 24-25)

ఇలాంటి ఆలోచనలు ఉన్న ప్రజలు సాధారణముగా ఈ విధమైన అభ్యంతరాలను వ్యక్తపరుస్తూంటారు. అనగా ప్రాపంచిక ప్రగతిని గూర్చి శుభవార్తలను ఇవ్వడం వలన కొందరి విశ్వాసాలు బలహీనమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి సమయంలో మరి ముసల్మానులకు ప్రాపంచిక పరమైన విజయాలను గూర్చి ఎందుకు శుభవార్తలను ఇవ్వడం జరిగింది?. ఇందుకు సమాధానం ఏమిటనగా, బలహీనులపై షైతాన్ ఆధిపృతం కొనసాగిస్తుంది. కాని విశ్వాసులు భూలోకంలో ఉన్నకూడ వారు తమ ఆధ్యాత్మికతను ఎన్నడు మర్చిపోరు. కావున ఇక్కడ బలహీనులను మాత్రమే హెచ్చరించడమైనది. అంతేగాని ఒక పటిష్ట విశ్వాసం గల వ్యక్తి ప్రపంచంలో ఉన్నందున మోక్షంను పొందలేడు అనే భావనను అంగీకరించడం లేదు. వాస్తవానికి చూసినచో ఈ ఆంశంలో ఇస్లాం బోధనలు ' చేతులు ఆడిస్తూ ఉన్నా మనస్సు మాత్రం దైవస్మరణలో లీనమై ఉండాలి. ఇదే ఉన్నతమైన విశ్వాస స్థాయి అని గలవు. ఈ కారణం చేతనే ఇస్లాం ప్రాపంచికతను వీడమని ఆదేశించలేదు. పైగా ప్రాపంచిక కార్యములలో కూడ భాగస్వాములై ప్రాపంచికులను సంస్కరించుము అని ఆదేశించింది. ఒకవేళ పుణ్యాత్ములను ప్రపంచం నుండి వేరు చేసినచో ప్రపంచీకుల సంస్కరణ సాధ్యం కాదనేది నగ్న సత్యం. ఒకవేళ భూమండలంపై ప్రాపంచిక కార్యకలాపాలను నిర్వహిస్తూ న్యాయంను, ధర్మంను, ధార్మికతను అవలంభించు తత్వం గల వారికి ప్రాపంచిక బాధ్యతలను అప్పగించినప్పుడే ప్రపంచీకుల సంస్కరణ సాధ్యమవుతుంది. ఇతరులకు కూడ వారు ఉత్తమమైన ఆదర్శవంతులుగా నిలుస్తారు. చూడండి! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) అనుచరుల చేతికి ప్రాపంచిక పాలన వ్యవహారం చిక్కినప్పుడు వారందరు ఆయా ప్రాపంచిక బాధ్యతలను నిర్వహిస్తూనే వాటిని నుండి దూరంగా ఉన్న ఆదర్శమును నెలకొలిపారు. ఎంత గొప్ప ఆదర్శమును ప్రదర్శించారనగా నేటికి 1300ల సంవత్సరాలు గడిచిన కూడ ఉదాహరణగానే నిలిచారు. మేధావుల మనస్సులో కలతలు రేపుతున్నారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 236, ప్రచురణ ఖాదియాన్ 2010)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2093) హజ్రత్ సాహెల్ బిన్ సఅది రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. ఒక మహిళ బుర్దాను తీసుకొని వచ్చింది. బుర్దా అంటే ఏమిటో మీకు తెలుసా? అని మరల అడిగారు. ఆందుకు తెలుసు, అది అంచుకల్గిన దుప్పటి అని సమాధానం ఇచ్చారు. ఆ మహిళ ఇలా విన్నవించుకున్నది. ఓ రసూలుల్లాహ్! నేను ఈ దుప్పటిని మీకు బహూకరించడం కోసం నా చేతులతో తయారు చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దుప్పటిని తీసుకున్నారు. హుజూర్ (స)కు ఆ దుప్పటి అవసర ముండెను. ఆ తరువాత హుజూర్ (స) ఆ దుప్పటిని తమ ఒంటిపై వేసుకొని మా వద్దకు బయటికి వచ్చారు. ప్రజలలో నుండి ఒక వ్యక్తి ముందుకు వచ్చి ఓ రసూలుల్లాహ్ ! ఆ దుప్పటిని నాకు ఇవ్వండి. నేను దానిని వాడుకుంటాను అని యాచించాడు. అందుకు హుజూర్ (స) సరే అని అన్నారు. ఆ తరువాత కొంత సమయం హుజూర్ (స)సమావేశంలో కూర్చున్నారు. మరల ఇంట్లోకి వెళ్ళి ఆ దుప్పటిని మడత వేసి ఆ వ్యక్తికి ఇచ్చారు. ప్రజలు అతనితో నీవు చేసిన పని ఏమి బాగాలేదు , హుజూర్ (స) ఏదియు కాదని అనరనే విషయం నీకు తెలిసి కూడ నీవు ఎందుకు అడిగావు అని మంద లించారు. అందుకు ఆ వ్యక్తి 'దేవుని ప్రమాణం! నేను మరణించినచో నా శవ వస్త్రం కోసమని దానిని యాచించాను అని సమాధానం ఇచ్చాడు. హజ్రత్ సాహెల్ రజి ఇలా అన్నారు. ఆ దుప్పటియే ఆ వ్యక్తికి శవ వస్త్రంగా ధరింపజేశారు. (బుఖారి కితాబుల్ బుయూఅ సంపుటి4, ప్రచురణ 2008).

**ఈ సంచికలోని అంశాలు:**


1⇔ జుమా ప్రసంగం 29 జులై 2022 ............ 2వ పేజిలో.

2 ⇔ హుజూర్ అన్వర్ గారి జర్మనీ దేశానికి చెందిన పర్యటనలు. దివి 1 జులై 2013 . ............ 11వ పేజిలో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపర్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో జరిగిన యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహ్ తాలా అన్‌హు నాయకత్వంలో జరిగిన మిగిలిన యుద్ధాలను గూర్చి ఈ రోజు ప్రస్తావించెదను.

హజ్రత్ ఖాలిద్ రజి తమ అమీరులందరికి ముందుగా ఆయా ప్రజలకు ఇస్లాం సందేశాన్ని అందించమని ఆదేశాలు జారిచేశారు. ఒకవేళ వారు ఇస్లాంను స్వీకరించినచో వారి ఇస్లాంను స్వీకరించుము. ఒకవేళ వారు తిరస్కరించినచో వారికి ఒక రోజు అవకాశాన్ని ఇవ్వండి. ఆ తరువాత శత్రవులకు ఎలాంటి అవకాశాన్ని ఇవ్వకండి. వారితో యుద్ధం చేయండి. శత్రువులతో యుద్ధం చేయకుండా ముసల్మానులను అడ్డుకోకండి అని ఆదేశించారు.

తదుపరి జుమా రోజు నుండి ఇన్షా అల్లాహ్ జమాఅత్ అహ్మదియ్య ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ సభ ప్రారంభం కానున్నది. ఈ జల్సా అన్ని విధాలుగా విజయ వంతం కావడం కోసం, జల్సాలో పాల్గొనే వారి కోసం వారు క్షేమంగా చేరుకోవాలని, క్షేమంగా పాల్గొనాలని అల్లాహ్ తాలా దుఆ చేయండి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 29 జులై 2022, (29 వఫా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో జరిగిన యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహ్ తాలా అన్‌హు నాయకత్వంలో జరిగిన మిగిలిన యుద్ధాలను గూర్చి ఈ రోజు ప్రస్తావించెదను. ఈ రోజు ఈ యుద్ధాల పరంపరను ముగించు క్రమంలో బహుశా జుమా ప్రసంగం కొంచం ఎక్కువగా ఉండవచ్చును.

హిజ్రి 12వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో హజ్రత్ ఖాలిద్ రజి ఇమ్గిషియా నుండి హీరకు వెళ్ళి హీర యుద్ధం చేశారు. (సీరత్ సయ్యదినా సిద్దీఖ్ అక్బర్ రజి ఉమర్ అబూ నసర్ , పుట 672, అనువాదం, ఉర్దూ ముష్తాఖ్ బుక్ కార్నర్ ఉర్దూ బాజార్ లాహోర్ 2020)

ఈ యుద్ధాన్ని గూర్చి వివరాలు ఈ విధముగా ఉన్నాయి: హజ్రత్ ఖాలిద్ రజి ఇమ్గిషియా నుండి ఫరాత్ నదికి సమీపంలో ఉన్నటు వంటి హీర ప్రాంతం వైపు బయలుదేరినారు. అరబ్ క్రైస్తవుల యొక్క అతి పురాతన కేంద్రముగా హీర కొనసాగుచున్నది. ఆ కాలంలో హీరను ఒక ఈరానీయుడు పాలిస్తున్నాడు. హీర పాలకుడు ఇక ఖాలిద్ తన సైన్యంతో హీర వైపే వచ్చును అని ముందుగానే అంచనా వేశాడు. అందుకని అతడు ముందు నుండే హజ్రత్ ఖాలిద్ రజితో యుద్ధం చేయడానికి అన్ని రకాలుగా ఏర్పాట్లు ప్రారంభించాడు. పైగా ఖాలిద్ నది మార్గం ద్వార, పడవల సహాయంతోనే హీరకు వచ్చును అని కూడ అంచనా వేసుకున్నాడు. కావున ఫారత్ నదికి అడ్డుకట్ట వేసినచో ఖాలిద్ పడవలు బురదలో చిక్కుక పోతాయని భావించి అతడు నా కుమారుడికి ఫారత్ నదికి అడ్డు కట్ట వేయమని సూచించాడు. ఆపై తన కుమారుడి వెనకాల బయలుదేరి హీర నగరపు బయట సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. హజ్రత్ ఖాలిద్ రజి ఇమ్గీషియా నుండి బయలు దేరినారు. సామాగ్రి, యుద్ధ సంపద మరియు సైన్యాన్ని పడవల ద్వారా తరలించసాగారు. కాని నీటి మట్టం తక్కువగా ఉండడం వలన పడవలు నేలకు తగలసాగాయి. అందువలన హజ్రత్ ఖాలిద్ రజి ఆలోచనలో పడ్డారు. అందుకు నావికులు ఫారసీయులు ఫరాత్ నది మార్గాన్ని మళ్ళించి నదిని ఎండగట్టుచున్నారని, నదికి ఆనకట్ట వేసి వేరే కాలువల ద్వారా నీటిని మరోవైపు మళ్ళిస్తున్నారని, కాలువలు నిండనిదే మనకు నీళ్ళు రావని తెలిపారు. విషయం తెలుసుకున్న హజ్రత్‌ఖాలిద్ రజి వెంటనే గుర్రపు స్వారీ సైన్యాన్ని వెంటబెట్టుకొని హీరపాలకుడి కుమారుడి వైపు బయలుదేరినారు. మార్గమధ్యలో అథీఖ్ నది అంచున కొంత సైన్యం హజ్రత్ ఖాలిద్ రజికు ఎదురు పడింది. వారు నిర్లక్ష్యంగా ఉన్న సమయంలో హజ్రత్ ఖాలిద్ రజి అకస్మత్తుగా వారిపై దాడి చేశారు. ఆపై వారందరిని హజ్రత్ ఖాలిద్ రజి హతమార్చారు. ఆ తరువాత ఇంకా ముందుకు వెళ్ళారు. అక్కడ హీర రాజ్యపు రాజు కుమారుడు నది నీటిని మళ్ళించు పనిని పర్యవేక్షిస్తున్నాడు. ఖాలిద్ రజి వారిపై కూడ అకస్మత్తుగా దాడి చేసి ఆ రాకుమారుడితో పాటు అతని సైన్యాన్ని కూడ హతమార్చారు. ఆపై ఆనకట్టను తెంచి నీటి ప్రవహాన్ని మరల నది వైపు మళ్ళించారు. స్వయముగా వారు అక్కడే ఉండి ఆ పనిని పర్యవేక్షించారు. ఫలితముగా పడవలు మరల తమ ప్రయాణాన్ని ప్రారంభించాయి.

ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి తమ నాయకులందరిని ఏకం చేశారు. అందరు ఖౌర్నఖ్ ప్రాంతంలో ఏకమయ్యారు. ఖౌర్నఖ్ అనేది హీర నగరానికి సమీపంలో ఉన్నటు వంటి ఒక కోట. కాని హీర రాజుకు అర్దషీర్ మరియు తన కుమారుడు యుద్ధంలో మరణించాడని తెలియగానే ఇక ఎలాంటి యుద్ధం చేయకుండానే ఫరాత్ నదిని దాటి పారిపోయాడు. ఒకవైపు రాజు పారిపోయినా కూడ ఆ రాజ్యపు ప్రజలు తమ స్థైర్యాన్ని వీడలేదు. వారందరు కోటలోకి చేరుకొని కట్టడి చేసుకున్నారు. అక్కడ 4 కోటలున్నాయి. కావున నాలుగు కోటలలో తల దాచుకొని యుద్ధానికి తగిన ఏర్పాట్లు చేసుకోసాగారు.

మరల ఇలా లిఖించబడింది. హజ్రత్ ఖాలిద్‌బిన్ వలీద్ రజి ఈ క్రింది విధముగా కోటలను ముట్టడి చేశారు. జరార్ బిన్ అజ్‌వర్ ఖసరే అబ్యజ్ కోటను ముట్టడించుటకు నియమితులైనారు. ఆ కోటలో అయాస్ బిన్ ఖుబీసా థాయీ ప్రజలు తల దాచుకున్నారు. జారార్ బిన్ ఖత్తాబ్ అద్దేసీన్ కోటను ముట్టడించుటకు నియమితులైనారు. ఈ కోటలో అద్ది బిన్ అద్ది తెగ ప్రజలు తల దాచుకున్నారు. జరార్ బిన్ మఖ్రన్ బనీ మాజన్ కోటను ముట్టడించుటకు నియమితులైనారు. ఈ కోటలో ఇబ్నే అక్కాల్ తెగవారు తల దాచుకున్నారు. ముసన్నా బిన్ హారిస్ ఇబ్నే బుఖీలా కోటను ముట్టడించుటకు నియమితులైనారు. ఈ కోటలో అమర్ బిన్ అబ్దుల్ మసీహ్ తెగ వారు తల దాచుకున్నారు.

హజ్రత్ ఖాలిద్ రజి తమ అమీరులందరికి ముందుగా ఆయా ప్రజలకు ఇస్లాం సందేశాన్ని అందించమని ఆదేశాలు జారిచేశారు. ఒకవేళ వారు ఇస్లాంను స్వీకరించినచో వారి ఇస్లాంను స్వీకరించుము. ఒకవేళ వారు తిరస్కరించినచో వారికి ఒక రోజు అవకాశాన్ని ఇవ్వండి. ఆ తరువాత శత్రవులకు ఎలాంటి అవకాశాన్ని ఇవ్వకండి. వారితో యుద్ధం చేయండి. శత్రువులతో యుద్ధం చేయకుండా ముసల్మానులను అడ్డుకోకండి అని ఆదేశించారు.

శత్రువులు ఎదురించడం ప్రారంభించారు. ఈ క్రమంలో ముసల్మానులపై రాళ్ళు విసరసాగారు. ఫలితముగా ముసల్మానులు కూడ వారిపై బాణాలు సంధించారు. వారిని కదలకుండా చేశారు. అలా కోటలను, భవనాలను జయిస్తూ వచ్చారు. అక్కడ ఉన్నటు వంటి ఫాద్రీలు పిలువసాగారు. ఓ కోటలలో తల దాచుకున్న ప్రజలారా! మమ్ములను మీరు కాకుండా మరొకరు హత్య చేయకుండా చూడండి. వారిని యుద్ధానికి రెచ్చగొట్టుటకు ప్రయత్నించారు. అందువలన కోటలో దాచుకున్న వారు కూడ పిలుపునిచ్చారు. ఓ అరబ్‌లారా! మీ మూడు షరతులలో ఒక దానిని మేము అంగీకరిస్తున్నాము. కావున మీరు యుద్ధాన్ని ఆపండి. ఆపై ఆ కోటలకు, భవనాలకు నాయకత్వం వహించువారు బయటికి వచ్చారు. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి ఆ కోటలో ఉన్నవారిని వేరు వేరుగా కలిసారు. వారు చేసిన పనికి వారిని నిందించారు. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం, వ్యవహారశైలి, రచయిత అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం. ఉర్దూ పుట 410, ఫుర్ఖాన్ ట్రస్టు ముజఫర్ ఘడ్) (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సేన్ హైకల్ అనువాదం 315, ఇస్లామీ కుతుబ్ ఖాన లాహోర్)(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట315, దారుల్ కుతబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 459)

వారిని నిందిస్తూ ఇలా అన్నారు: ఎంత విచారకరం!. మిమ్ములను మీరు ఏమని భావించుకోని మాతో యుద్ధానికి దిగారు. ఒకవేళ మీరు అరబ్‌లే అయినచో మీరు ఏ విధముగా మీ జాతి ప్రజలపై యుద్ధం చేయడానికి సాహసించారు. ఒకవేళ మీరు అరబ్బేతరులైనచో న్యాయబద్ధతను, ధర్మబద్ధతను స్థాపించుటలోనే ఉదాహరణలేని జాతితో మీరు జయించుదురని భావించారా?. చివరికి ఆ నాయకులు జిజియా చెల్లించుటకు ముందుకు వచ్చారు. ఒకే జాతి అయినందున ఈ ఇరాక్ ప్రజలు తప్పకుండా ఇస్లాంను స్వీకరిస్తారనే నమ్మకం ఖాలిద్ రజికు ఉండేను. కాని వారు క్రైస్తవంలోనే ఉండడానికి చాలా పట్టుపట్టారు. ఆ స్థితిని చూడగా హజ్రత్ ఖాలిద్ రజికు చాలా ఆశ్చర్యమేసింది. మొత్తానికి హజ్రత్ ఖాలిద్ రజి హీర ప్రజలు మరియు ముసల్మానుల మధ్య జరిగిన ఒడంబడికను ఈ విధముగా లిఖించారు.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం: ఈ ఒప్పందం ఖాలిద్ బిన్ వలీద్ మరియు అద్ది బిన్ అద్ది, అమర్ బిన్ అద్ది, అమర్ బిన్ అబ్దుల్ మసీహ్, అయాస్ బిన్ ఖబీస మరియు హీర బిన్ అక్కాల్ వారి మధ్య జరిగిన ఒప్పందం. వీరు హీర రాజ్యపు నాయకులు. హీర ప్రజలు ఈ ఒప్పందం పట్ల సుముఖతను తెలియపర్చారు. వారు వారి నాయకులకు అనుమతినిచ్చారు. వారితో ఒక లక్ష తొంభైవేల దిర్హములపై ఒప్పందం కుదిరింది. వారిని రక్షించు క్రమంలో ప్రతి సంవత్సరం వారి నుండి ఇంత మొత్తాన్ని వసూలు చేయడం జరుగుతుంది.

అనగా అక్కడి ప్రాంతీయులకు రక్షణ కల్పించడం కోసం ఆ ప్రాంత ప్రజలలో ఉన్నటు వంటి సంపన్నుల నుండి వారు ఫాద్రీలైన, ఇతరులైన ఈ మొత్తాన్ని జిజియాగా నిర్ణయించడం జరిగింది. కాని ఏమిలేని వారిని, ప్రపంచం నుండి సన్యాశంను పుచ్చుకున్న వారిని వదిలి వేయడం జరిగింది. ఈ ఒప్పందం వారికి రక్షణ కల్పించే షరత్‌పై చేసుకోవడం జరిగింది. ఒకవేళ ముసల్మానులు వారి రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోనట్లైతే లేదా వారి గత నాయకులే వారి రక్షణకు తగిన ఏర్పాట్ల బాధ్యతను తీసుకున్నచో వారు ఎలాంటి జిజియాను చెల్లించవలసిన అవసరం లేదు. ఒకవేళ వారు తమ మాటల ద్వారా గాని, చేష్టల ద్వారా గాని విద్రోహ చర్యలకు పాల్పడినచో ఈ ఒప్పందం రద్దుగా భావించబడుతుంది. ఈ ఒప్పందంను హిజ్రి 12 వ సంవత్సరంలోని రబీఉల్అవ్వల్ మాసంలో లిఖించబడింది.

ఆ ఒప్పంద పత్రాన్ని హీర ప్రాంతీయులకు అప్పగించడం జరిగింది. కాని హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత సవాద్ ప్రజలు ధర్మభ్రష్టత్వంను ఎంచుకున్నారు. ఆపై ఈ ఒప్పందాన్ని అవమానించారు. ఈ ఒప్పందానికి అనుగుణముగా నడుచుకోవడం మానివేశారు. ఇతర తెగల వారి వలే వీరు కూడ అవిశ్వాసంను ప్రదర్శించారు. అలా వారిపై మరల ఫారసీయులు ఆధీకృతను సాధించారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో హజ్రత్ ముసన్నా రజి హీర ప్రాంతాన్ని మరల జయించినప్పుడు ఆ ప్రాంత ప్రజలు గత ఒప్పందాన్ని ముందుకు తీసుకవచ్చారు. కాని హజ్రత్ ముసన్నా రజి అట్టి ఒప్పందాన్ని స్వీకరించలేదు. అంతేగాకా వారిపై ఇతర షరతులను కూడ విధించారు. కొంత కాలం తరువాత హజ్రత్ ముసన్నా రజి కొన్ని ప్రాంతాలలో ఓటమిని చవిచూసి వెనుకడుగు వేయడం వలన ఈ హీర ప్రజలు మరల ఇతర ప్రజలతో కలిసి తిరుగుబాటుకు పాల్పడ్డారు. విద్రోహులకు సహకరించారు. ఒప్పందాన్ని ఉల్లఘించారు. ఒప్పందం ప్రకారం నడుచుకోలేదు. కాని తరువాత కాలంలో హజ్రత్ సఅద్ రజి హీరను జయించినప్పుడు మరల ఆ ప్రజలు గత ఒప్పందం ప్రకారం తీర్మాణించాలని కోరుకున్నారు. అందుకు హజ్రత్ సఅద్ రజి వారితో ఆ రెండు ఒప్పందాలలో ఏ ఒక్కదానినైన తీసుకరమ్ము అని అదేశించారు. కాని వారు తీసుకరాలేక పోయారు. ఫలితముగా హజ్రత్ సఅద్ రజి వారిపై పన్నులు విధించారు. వారి ఆర్థిక స్థితి గతులను పరిశీలించిన తరువాత ముత్యాలు కాకుండానే నాలుగు లక్షల పన్నులను విధించారు.

హీరను జయించిన తరువాత హజ్రత్ ఖాలిద్ రజివిజయపు నమాజ్ చదివారు. అందులో 8రకాతులను ఒకే సలాంతో పూర్తిచేశారు. అనగా 8 రకాతులను కలిపి చదివారు. ఆ నమాజ్ పూర్తి చేసి వచ్చి ఇలా అన్నారు. మౌత యుద్ధంలో నేను పాల్గొన్నప్పుడు ఆ యుద్ధంలో నా చేతిలో 9 ఖడ్గాలు విరిగిపోయాయి. మౌతా ప్రజలతో యుద్ధం చేసినంతగా నేను మరే జాతి ప్రజలతో యుద్ధం చేయలేదు. వారు కూడ ఫారసీయులకు చెందినవారే. ఫారసీయులకు చెందిన వారిలో ఉల్లైస్ ప్రజలతో యుద్ధం చేసినట్లుగా మరే జాతి ప్రజలతో యుద్ధం చేయలేదు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 316-319, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

మరల ఇలా లిఖించారు. ఆయా ప్రజలు హజ్రత్ ఖాలిద్ రజి సన్నిధిలో బహుమానాలను కూడ పంపించారు. కాని హజ్రత్ ఖాలిద్ రజి విజయ వార్తతో పాటు అట్టి బహుమానాలను కూడ హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపించారు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు న్యాయబద్ధత, ధర్మబద్ధతల యొక్క అత్యున్నత విధానాన్ని అనుసరిస్తూ అట్టి బహుమానములను జిజియాగా పరిగణిస్తూ వాటిని స్వీకరించారు. ఆపై హజ్రత్ ఖాలిద్ రజికు ఈ బహుమానాలు ఒకవేళ జిజియాలో పరిగణించబడినచో మంచిది. లేనిచో వీటిని నీవు జిజియాగా పరిగణిస్తూ వీటిని మినహాంపు నిస్తూ మిగిలిన నగదును వసూలు చేయము అని లేఖ వ్రాసారు. అనగా బహుమాన రూపంలో ఈ వస్తువులను స్వీకరించకుండా వీటిని జిజియా రూపంలో వసూలు చేయుము. ఈ వ్యవహారాన్ని చూసిన చుట్టు ప్రక్కలకు చెందిన భూస్వాములు, సంపన్నులు కూడ జిజియా చెల్లించుటకు సిద్ధమై ముసల్మానుల పరిపాలన క్రిందికి చేరుకున్నారు. (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం, పుట 318-319, ఇస్లామీ కుతుబ్ ఖాన లాహెూర్)

మొత్తానికి హీర విజయం ఒక అద్భుతమైన యుద్ధ ప్రాధాన్యతను సంతరించుకున్నది.

ఈ విజయం ముసల్మానుల దృష్టిని ఫారిస్‌ను జయించాలనే ఆకాంక్ష వైపు మళ్ళించింది. ఎందుకనగా ఇరాక్ మరియు ఫారసీ సామ్రాజ్యాల కొరకు భౌగోళిక పరంగా మరియు వ్యవహారికంగా ఈ నగరానికి చాలా ప్రాధాన్యత గలదు. ఈ నగరాన్ని ఇస్లామీయ సైనిక ప్రధాన సైన్యాధ్యక్షుడు తమ కేంద్రముగా, రాజధానిగా ప్రకటించారు. ఈ నగరం నుండే ఇస్లామీయ సైన్యానికి ప్రజలతో వ్యవహరించు విధానాలను, వ్యవస్థలను కొనసాగించు పద్ధతులను జారి చేసేవారు. ఖైదీలకు సంబంధించిన ఆంశాలు, పాలనపరమైన సూచనలు, సలహాలకు తగిన ప్రణాళికలు, విశ్లేషణలు కూడ రూపొందిచబడేవి. అక్కడి నుండే హజ్రత్ ఖాలిద్ రజి పన్నులను, జిజియాను వసూలు చేయుటకు అనేక రాష్ట్రాలలో పన్ను సేకరణ అధికారులను నియమించారు. అదే విధముగా శత్రువుల దాడుల నుండి కాపాడుటకు సరిహద్దు ప్రాంతాలలో అమీర్‌లను నియమించారు. స్వయముగా వారు ఈ నగరంలో నివాసం ఉంటూ శాంతి భద్రతలకు చెందిన ఆంశాలను పర్యవేక్షించసాగారు. వారి ఆదేశాలు భూస్వాములకు, నాయకులకు అందేలా ఏర్పాట్లు చేశారు. ఫలితముగా వారు సంప్రదింపులు జరుపడం కోసం ముందుకు వచ్చేవారు. ముసల్మానులు విజయాన్ని సాధిస్తున్నారని గమనించిన భూస్వాములు, సంపన్నులు స్వయముగా సంప్రదింపులకు వచ్చేవారు. సవాద్, ఇరాక్ మరియు వాటి చుట్టు ప్రక్కల ప్రాంతాలన్నియు ముసల్మానులతో ఒప్పందాలు, సంప్రదింపులు చేసుకోకుండా ఉండలేక పోయాయి. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలి, డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, అనువాదం పుట 412, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్)

హజ్రత్ ఖాలిద్ రజి ఒక సంవత్సరం వరకు హీర నగరంలోనే బస చేశారు. ఈ క్రమంలో వారు రజి సిరియా వైపు బయలు దేరుటకు ముందు హీర నగరపు ముందు భాగపు నగరాలలో, వెనుక భాగపు నగరాలలో పదే పదే పర్యటించారు. ఫలితముగా ఫారిస్ ప్రజలు రాజులను నియమించేవారు, ఆ తరువాత తొలిగించేవారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 321, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

అనగా ముసల్మానులకు భిన్నముగా ఫారసీయులు తమ రాజ్యంలో రాజులను నియమించేవారు, తొలిగించేవారు. ఈ క్రమంలో ఇరాక్ వాతవరణం అనుకూలంగా మారిపోయింది. హీర మరియు దజ్‌లా రాజ్యాల మధ్యలో ఉన్నటు వంటి అరబ్ ప్రాంతాలలో ఫారసీయులు అధికారం అంతమైపోయింది. కావున వెనుక నుండి ఎలాంటి ఆపదలు లేకుండెను. ఈ తరుణంలోనే హజ్రత్ ఖాలిద్ రజిస్వయముగా ముందుకు వచ్చి ఈరాన్‌పై యుద్ధాన్ని ప్రకటించాలని నిశ్చయించుకున్నారు. మరోవైపు కిస్రా చక్రవర్తి ఉర్దుషీర్ మరణించడం వలన ఈరానీ సామ్రాజ్యంలో విభేదాలు పొడచూపాయి. నూతన చక్రవర్తిని ఎన్నుకొను విషయంలో వారి మధ్యలో తీవ్ర విభేదాలు తలెత్తాయి. ఈ సమయాన్ని అదృష్టంగా భావిస్తూ హజ్రత్ ఖాలిద్ రజి వారి రాజులకు మరియు వారి ప్రముఖ, సాధారణ పాలకులకు లేఖలు వ్రాసారు. ఆయా రాజులను ఉద్దేశించి ఇలా వ్రాసారు: ఖాలిద్ బిన్ వలీద్ వైపు నుండి ఫారిస్ రాజులకు వ్రాయునదేమనగా, అమ్మా బఅదహు! సకల స్తోత్రములన్నియు అల్లాహ్‌కే చెందును. అతడు మీ వ్యవస్థను ముక్కలు ముక్కలుగా చేశాడు. మీ ఎత్తుగడలన్నియు వ్యర్థమైపోయాయి. మీ మధ్యలో విభేదాలను సృష్టించాడు. మీ బలాన్ని, బలగాన్ని బలహీన పర్చాడు. మీ సంపదను లాక్కున్నాడు. మీ విజయాలను, గౌరవాలను మట్టిలో కలిపివేశాడు. కావున మీకు నా లేఖ చేరగానే మీరు ఇస్లాంను స్వీకరించండి. ఫలితముగా సురక్షితముగా ఉంటారు. లేదా ఒప్పందం చేసుకోని జిజియాను చెల్లించుటకు సిద్ధముగా ఉండండి. ఒకవేళ ఇస్లాంను స్వీకరించనిచో ఒప్పందం

చేసుకోండి. పన్నులు కట్టండి. ఇలా నడుచుకున్నచో మేము మిమ్ములను, మీ ప్రాంతాన్ని వదిలి పెట్టి మేము మరో ప్రాంతానికి వెళ్ళిపోతాము. లేనిచో

అల్లాహ్ ప్రమాణం! అతడు తప్ప మరో ఆరాధ్యుడు లేడు. మీరు ఎలా జీవితాన్ని ప్రేమిస్తున్నారో అంతకంటే ఎక్కువగా మరణాన్ని ప్రేమించే సైన్యాన్ని, ప్రపంచం పట్ల మీకు ఎంత ప్రేమ ఉన్నదో అంతకన్న ఎక్కువ ప్రేమ పరలోకం పట్ల కల్గిన సైన్యాన్ని తీసుకొని నేను మీ వద్దకు వస్తాను. ఆపై ఈరాన్ గవర్నర్లకు, పాలనాధికారులకు లేఖలు ఈ విధముగా వ్రాసారు: ఖాలిద్ బిన్ వలీద్ వైపు నుండి ఈరాన్‌కు చెందిన గవర్నర్లకు, ఖాలిద్ బిన్ వలీద్ వైపు నుండి ఈరాన్‌కు చెందిన పాలనాధికారులకు వ్రాయునదేమనగా, మీరందరు ఇస్లాంను స్వీకరించినచో క్షేమంగా ఉంటారు. లేదా జిజియాను చెల్లించండి. మేము మీకు రక్షణ కల్పించు బాధ్యతను తీసుకుంటాము. లేనిచో గుర్తుంచుకోండి మీరు మధ్యానికి ఎంతగా బానిసలైనారో అంతేకంటే ఎక్కువగా మరణానికి బానిసలైన సైన్యంతో మీపై యుద్ధాన్ని ప్రకటిస్తాను.

హీర రాజ్యాన్ని జయించడం వలన ఇరాక్‌ను జయించాలనే మరియు ఇస్లామీయ ప్రభుత్వాన్ని నెలకొల్పాలనేహజ్రత్ అబూబకర్ రజి గారి ఆకాంక్షపు ఒక భాగము నెరవేరినట్లైయింది. ఈ విజయం ప్రత్యక్షముగా ఈరాన్ సామ్రాజ్యంపై దండెత్తాడానికి ఒక సంకేతమైంది. హజ్రత్ ఖాలిద్ రజి ఈ కార్యనిర్వాహణలో తమ బాధ్యతలను చాలా బాగుగా నెరవేర్చారు. కొంత కాలంలోనే హీర వరకు చేరుకున్నారు. ఎందుకనగా ఇరాక్‌కు వ్యతిరేకముగా వారు రజి హిజ్రి 12వ సంవత్సరపు మొహర్రం మాసంలో కాజీమా అనే యుద్ధం ద్వారా యుద్ధాన్ని ప్రారంభించారు. మరియు ఈ సంవత్సరపు అనగా హిజ్రి 12వ సంవత్సరము రబీఉల్ అవ్వల్‌మాసంలోనే వారు హీరాను జయించారు.

ఆ తరువాత అంబార్ లేదా జాతుల్ ఉయూన్ యుద్ధ ప్రస్తావన గలదు. ఈ యుద్ధం కూడ హిజ్రి 12వ సంవత్సరంలోనే జరిగింది. ఈరానీ సైన్యం హీరాకు అతి సమీపంలో ఉన్నటు వంటి అంబార్ మరియు అయినుత్తమర్ ప్రాంతంలో స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. అంబార్ కూడ బాగ్దాద్ సమీపంలో ఉన్నటు వంటి ఒక నగరం. అంబార్‌ను గూర్చి వివరిస్తూ ఈవిధముగా పేర్కొన్నారు. అరబి భాషలో సామాగ్రి లేదా ధాన్యమును దాచుకునే గుమ్మిని అంబార్ అంటారు. ఈ నగరాన్ని అంబార్ అని పిలువడానికి గల కారణమేమనగా, ఇక్కడ తినుబండరాలు మరియు పండ్లు ఫలాలు అధికముగా ఉంటాయి. అయినుత్తమర్ కూడ అంబార్ నగరానికి సమీపంలో మరియు కూఫాకు పశ్చిమ దిశలో ఉన్నటు వంటి ఒక నగరం.

మరల ఇలా వ్రాసారు: ఇస్లామీయ సైన్యానికి ఆయా ప్రాంతాలలో ఉన్నటు వంటి ఈరానీయుల సైన్యం వలన చాలా పెద్ద ప్రమాదం ఏర్పడింది. అలాంటి పరిస్థితులలో ఒకవేళ హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి మౌనంగా హీరా రాజ్యంలోనే కూర్చొని, బయటికి వెళ్ళి ఈరానీ సైనికులతో యుద్ధం చేయకుండా ఉన్నచో ముసల్మానులు ఆ ప్రాంతంను అనగా హీరా రాజ్యంను జయించిన తరువాత మరల చేజార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడేది. నిజానికి వారు చాలా కష్టాలను ఎదుర్కొని ఈ హీరా రాజ్యాన్ని జయించారు. అందుకే ఈ క్రమంలోనే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తన సైన్యాన్ని యుద్ధానికి సిద్ధం కావాలని ఆదేశించారు.

(సయ్యిదినా అబూబకర్ సద్దీఖ్ రజి వ్యక్తిత్వం, వ్యవహారశైలి, డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, అనువాదం పుట 413, మక్తబల్ పుర్ఖాన్ ముజఫర్ ఘడ్) (హజ్రత్ అబూబకర్ రజి సిద్దీక్ అక్బర్, పుట 287, హైకల్ అనువాదం, ఇల్మ్ వ ఇర్ఫాన్ పబ్లీషర్ 2004)(అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 245, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)(అల్ ముంజద్ నబర్ పదం) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 305, సంపుటి 4, పుట 199, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

హీరా మరియు దాని చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్నటు వంటి ప్రాంతాల పరిస్థితులు చక్కబడిన తరువాత శాంతి భద్రతలను నెలకొల్పినారు. హజ్రత్ ఖాలిద్ రజి హీరాలో హజ్రత్ ఖఅఖాఅ బిన్ అమర్ తమీమి రజిను తమ ఉపాధ్యక్షుడిగా నియమించి స్వయముగా వారు హజ్రత్ అయాజ్ బిన్ ఘనమ్‌కు సహాయం అందించుటకు బయలుదేరినారు. హజ్రత్ అయాజబిన్ ఘనమ్‌ను హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఉత్తర దిశలో నుండి ఇరాక్‌ను జయించమని పంపించారు. ఈ క్రమంలో వారిని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను కలవమని కూడ ఆదేశించారు.

(సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి, డాక్టర్ అలీ ముహమ్మద్ సెలాబీ అనువాదం పుట 416)

అంబార్‌లో ఉన్నటువంటి ఈరానీ సైన్యానికి సాబాత్ రాజ్యాధిపతి అయినా షీర్‌జాద్ నాయకత్వం వహిస్తున్నాడు. అతడు తన కాలంలో చాలా వివేక వంతుడిగా, గౌరవప్రదనీయుడిగా, అరబ్ మరియు అరబ్బేతరుల ప్రియమిత్రుడిగా భావించబడేవాడు. సాబాత్ కూడ మదాయీన్ రాజ్యంలోని ఒక ప్రముఖ నగరం. మొత్తానికి మరల ఇలా వ్రాసారు: అంబార్ ప్రజలు కోటలో తలదాచుకున్నారు. వారు కోటకు చుట్టు ప్రక్కల గుంతలు త్రవ్వారు. ఆ గుంతలను నీటితో నింపారు. ఈ గుంతలు కోట గోడలకు చాలా దగ్గరిలో ఉన్నవి. ఏ ముసల్మానుడైన ఆ కోట దగ్గరికి వచ్చినచో కోట గోడలపై ఉన్నటు వంటి ఈరానీ సైనికులు బాణాలు సంధిస్తూ ముసల్మానులను వెనుకకు అడుగువేయునట్లు చేసేవారు. వారు ఇలాగే కొనసాగుతున్న సమయంలో హజ్రత్ ఖాలిద్ రజి తన సైన్యాన్ని వెంటతీసుకొని అక్కడికి చేరుకున్నారు. వారు ఆ గుంతల చుట్టు తిరిగి పరిశీలించారు. కోటను కాపాడుచున్న ఆంశాలన్నింటిని క్షుణ్ణముగా పరిశీలించారు. ఆపై దేవుడు అనుగ్రహించిన విజ్ఞతతో ఒక ప్రణాళికను రచించారు. హజ్రత్ ఖాలిద్ రజి తమ విల్లుకారుల వద్దకు వెళ్ళి, వారిలో బాగాగురిపెట్టగల ఒక వెయ్యిమంది విల్లుకారులను ఎంచుకున్నారు. వారితో ఇలా అన్నారు. యుద్ధ ప్రాథిమిక విధానాలుకూడ వీరికి తెలియమని నాకు అర్థమైంది. కావున మీరు కేవలం వారి కన్నులకు గురి పెట్టి బాణాలను సంధించండి కన్నులు కాకుండా మరెక్కడ కూడ వారిపై బాణాలు వెయ్యవద్దు అని ఆదేశించారు. కావున వారందరు ఒకేసారిగా బాణాలు విసిరినారు. ఆ తరువాత చాల సార్లు అలాగే బాణాలు విసిరినారు. దాని ఫలితముగా ఆ ఒక్కరోజే ఒక వెయ్యి కన్నుగ్రుడ్లు పగిలిపోయాయి. అందుకే ఈ యుద్ధానికి జాతుల్ అయిన్ అని అనగా కన్నుల యుద్ధం అని పేరుపడింది.

శత్రువులలో ఆందోళన మొదలైంది. అంబార్ ప్రజలు గ్రుడ్డివారుగా మారుతున్నారు. కాని ఇలాంటి పరిస్థితులలో కూడ అంబార్ నాయకుడు షరతు రహితముగా యుద్ధాన్ని ఆపడానికి సిద్ధముగా లేడు. ఈ సమయంలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తమ సైన్యంలో ఉన్నటు వంటి కొన్ని బక్కపల్చని, నిస్సహాయ స్థితిలో ఉన్న ఒంటెలను తీసుకొని గుంత వద్దకు చేరుకున్నారు. ఆపై ఒంటెలను కోసి ఆ గుంతలలో వేశారు. వాటి వలన ఆ గుంతలు నిండిపోయాయి. ఆ ఒంటెలతో ఒక వంతెనను కట్టినట్లుగా చేశారు. ఇప్పుడు ముసల్మానులు మరియుఅన్యారాధులు ఇరువురు గుంతల ముందు ఎదురెదురు పడ్డారు. ఆ దృశ్యాలను చూసి శత్రువులు భయంతో కోటలో దాచుకున్నారు. ఆ తరువాత అంబార్ నాయకుడు షీర్‌జాద్ హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజితో చర్చలకు రాయభారిని పంపాడు. ఈ క్రమంలో అతడు తనను మరియు తన కొంత సైన్యాన్ని ఎలాంటి సామాగ్రి లేకుండానే ఈ కోట నుండి బయలుదేరి వేరొక ప్రాంతానికి సురక్షితముగా చేరుకోవడానికి అనుమతిని కోరినాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి అతనికి అనుమతినిచ్చాడు.

ఇక్కడ ప్రత్యేకముగా చెప్పుకోవలసిన విషయమేమనగా, హజ్రత్ ఖాలిద్ రజి క్రూరంగా, పాశవీకంగా వ్యవహరించేవాడని, హత్యలు చేస్తూ రక్తపాతాన్ని సృష్టించేవాడని ఆరోపణలు చేయు చరిత్రకారులు మరియు రచయితలకు సమాధానం ఏమిటనగా, భీకరమైన యుద్ధం చేయువారిపై , పదే పదే సంధికి విముఖతను చూపువారిపై శత్రువులపై విజయాన్ని సాధించిన తరువాత కూడ ఆయా శత్రువులు ఆ ప్రాంతం నుండి మూడు రోజులకు సరిపడ అహారాన్ని తీసుకొని ఒంటెలపై బయలు దేరుటకు అనుమతిని కోరగా వెంటనే అనుమతినిచ్చారు. ఏ మాత్రం వారి అభ్యర్థనను తిరస్కరించలేదు. కావున ఖాలిద్ రజి ఇట్టి చర్యయే వారు రజి ఏ మాత్రం దౌర్జన్యం చేయువారు కాదని తెల్పుటకు నిదర్శనం.

షీర్‌జాద్ ఇక్కడి నుండి ప్రాణాలను కాపాడుకుంటూ బహీమన్ జాజివియా వద్దకు చేరుకొని అతనికి అక్కడి పరిస్థితులన్నింటిని గూర్చి వివరిస్తాడు. అందుకు అతడు షీర్‌జాద్‌ను మందలిస్తాడు. అందుకు షీర్ జాద్ నేను అక్కడ తెలివి తక్కువ, పైగా అరబ్ వంశీయులకు చెందిన ప్రజలలో ఉన్నాను అని సమాధానం ఇచ్చాడు. అతడు ముసల్మానులకు గూర్చి కాకుండా అంబార్‌లో ఉన్నటు వంటి అరబ్ తెగల వారిని గూర్చి ఫిర్యాదు చేశాడు. వారికి ఏమి తెలియదని ఫిర్యాదు చేశాడు. షీర్‌జాద్ మరల ఇలా అన్నాడు. ముసల్మానులు తమ ప్రాణాల కూడ లెక్కచేయకుండా మాపై దాడి చేశారు. ఎప్పుడు గాని ఏ జాతి అయినా తమ ప్రాణాలను లెక్కచేయ కుండా ముందుకు వచ్చినచో ఆ జాతి తప్పకుండా విజయాన్ని సాధిస్తుందనేది నిజం. కావున వారు మా సైన్యంతో యుద్ధం చేసినప్పుడు వారు మా కోటగోడలపై మరియు నేలపై ఉండి యద్ధం చేస్తున్న సైనికులలో వెయ్యి మంది కన్నుగ్రుడ్లను పగల గొట్టారు. అందుకే వారితో సంధి కుదుర్చుకోవడమే ఉత్తమమని నేను భావించాను. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికు మరియు ముసల్మాను సైనికులకు అంబార్ పరిస్థితుల విషయంలో సంతృప్తి కలుగగా నిశ్చితులైనారు. పైగా అంబార్

ప్రజలు మూర్ఖత్వంతో ఆ రాజ్యాన్ని వీడి బయటికి వెళ్ళినప్పుడు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఆ ప్రాంతాన్ని పరిశీలించి చూడగా వారిలో అరబ్ భాషను చదివేవారు, వ్రాసే ఉన్నట్లుగా గుర్తించారు. కావున వారు ఎవరు? అని హజ్రత్ ఖాలిద్ రజి అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు మేము కూడ అరబ్ జాతికి చెందిన శాఖలలో ఒక శాఖవారము. ఇక్కడ మొదటి నుండి నివాసం ఉంటున్న అరబ్ ప్రజల వద్దకు మేము కూడ వలస వచ్చి ఉండసాగాము. ఈ ప్రాంతంలో అరబ్‌లు మొదటిసారిగా బక్తే నసర్ కాలంలో వచ్చారు, ఆ రాజు ఈ ప్రాంతంలో అరబ్బులు నివాసం ఉండడానికి అనుమతినిచ్చిన విషయం తెలుసుకోని మేము కూడ ఇక్కడికి వచ్చాము అని చెప్పారు.

అందుకు హజ్రత్ ఖాలిద్ రజి మరల వారిని మీరు చదవడం వ్రాయడం ఎవరి నుండి నేర్చుకున్నారు? అని అడిగారు. అందుకు వారు మేము అరబీ చదవడం, వ్రాయడం అరబ్‌కు చెందిన ఇయాజ్ తెగ వారి నుండి నేర్చుకున్నాము అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి అంబార్‌కు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి చిన్న చిన్న రాజ్యాల ప్రజలతో కూడ సంధిచేసుకున్నారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 322-323, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహూరూత్) (ముఅజముల్ బల్దాన్, సంపుటి 3, పుట 209, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహూరూత్)

మరల అయినుత్ తమర్ యుద్ధం కూడ హిజ్రి 12వ సంవత్సరంలోనే జరిగింది. ఈ యుద్ధాన్ని గూర్చి ఈ విధముగా పేర్కొనబడింది. హజ్రత్ ఖాలిద్ రజి అంబార్ రాజ్యాన్ని జయించిన తరువాత, పూర్తి స్థాయిలో ఆ రాజ్యం ముసల్మానుల ఆధీనంలోకి వచ్చిన తరువాత ఆ రాజ్యానికి సమీపంలో ఉన్నటు వంటి అయినుల్ తమర్ రాజ్యం వైపు బయలుదేరాలని నిశ్చయించుకున్నారు. ఈ రాజ్యం ఇరాక్ మరియు సిరియా ఎడారి మధ్యలో ఒక ఎడారి అంచున ఉన్నది. అంబార్ నుండి అయినుల్ త్తమర్‌కు చేరుకోవడానికి 3 రోజుల సమయం పట్టింది. ఈరానీయులు ఆ రాజ్యానికి మెహ్‌రాన్ బిన్ బెహ్‌రామ్‌ను పాలకుడిగా నియమించారు. అతడు అరబ్బేతరులతో కూడిక ఒక పెద్ద సైన్యంతో అక్కడ ఉన్నాడు. ఈరానీ సైన్యం కాకుండా అరబ్‌కు చెందిన వివిధ గ్రామీణ తెగల సైన్యం కూడ వారికి తోడుగా ఉంది. వారికి నాయకుడిగా ఉఖ్బా బిన్ అబూ ఉఖా కొనసాగుతున్నాడు. వారు హజ్రత్ ఖాలిద్ రజిను గూర్చి తెలుసుకున్న తరువాత ఉఖా మెహ్‌రాన్‌తో అరబ్‌లకు అరబ్‌లతో ఏ విధముగా యుద్ధం చేయాలో బాగా తెలుసు. కావున మీరు మమ్ములను ఖాలిద్‌ను వదిలి పెట్టండి. వారిని ఎలా ఎదురించాలో తమకు తెలుసు అని ఉఖా భావించ సాగాడు. అందుకు మెహ్‌రాన్ కూడ ఇది నిజమే మేము అరబ్బేతరులతో ఎలా యుద్ధం చేస్తామో అలా అరబ్బులైన మీకు కూడ అరబ్‌లతో ఎలా యుద్ధం చేయాలో తెలిసే ఉంటుంది అని ఊతమిచ్చాడు. మొత్తానికి అతడు ఉఖాను మోసం చేశాడు. ఆపై ఈ మాటలతో తనను తాను కాపాడుకోవడానికి ప్రయత్నించాడు. అందుకే అతడు ఉఖాతో మీరు అరబ్‌లతో యుద్ధం చేయండి. ఒకవేళ మీకు మా అవసరం వచ్చినచో మేము మీకు తప్పకుండా సహాయం చేస్తాము అని అన్నాడు. ఉఖా హజ్రత్ ఖాలిద్ రజితో యుద్ధం చేయడానికి బయలుదేరిన తరువాత ఈరానీయులు ఉఖాను గూర్చి చాలా ఘోరమైన దుర్భాష పదాలను పలుకుతూ మెహ్‌రాన్‌ను అతనితో ఇలా మాట్లాడమని మీకు ఎవరు నేర్పారు?అని అడిగారు. అందుకు అతడు ఈ విషయంలో మీరు నన్ను ఏమి అడగకండి. మీకు ప్రయోజనకరమైన ముసల్మానులకు నష్టదాయకమైన పనినే నేను చేశాను. నిశ్చయముగా మీ వద్దకు మీరారాజులను హతమార్చిన వ్యక్తి వస్తున్నాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను గూర్చి తెలిపాడు. అతడు చాలా గొప్ప సైన్యాధిపతి. అతడు మీ వైభవాన్ని, ప్రతిష్టలను నామరూపాలు లేకుండా చేస్తాడు. అందుకే నేను ఉఖాను వారికి భిన్నముగా ఒక ఢాలుగా వాడు కుంటున్నాను. ఒకవేళ వారికి ఖాలిద్‌పై విజయం లభించినచో అది మీ విజయం కూడ. ఒకవేళ అందుకు భిన్నముగా ఫలితము వెలువడినచో ముసల్మానులను ఎదుర్కొనుటకు మీరు వెళ్ళకూడదు. ముసల్మానులు బలహీనపడిన తరువాతే మనం వారిపై దాడి చేద్దాం. అప్పుడు మన బలవంతులుగా, ముసల్మానులు బలహీనులుగా ఉంటారు. ఈ రాజతంత్రాని విన్న తరువాత ఈరానీయులు మెహ్‌రాన్ యొక్క తెలివి తేటలను కొనియాడారు. మెహ్‌రాన్ అయినుల్ త్తమర్‌లోనే ఉండి, ఉఖాను హజ్రత్ ఖాలిద్ రజితో యుద్ధం చేయమని మార్గ మధ్యలో స్థావరాన్ని ఏర్పాటు చేయించాడు.

(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్, పుట 288-289)(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 324, ఖబర్ అయినుల్ త్తమర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహూరూత్)

ఉఖ్బా తన సైన్యాన్ని క్రమబద్ధీకరిస్తున్న సమయంలోనే హజ్రత్ ఖాలిద్ రజిను స్వయముగా అతనిపై దాడి చేసి అతనిని బంధించారు. యుద్ధం చేయక ముందే ఉఖ్బా సైన్యం ఓటమిని అంగీకరించి పారిపోయింది. వారిలో నుండి కూడ చాలా మంది సైనికులను ఖైదీలుగా బంధించారు.

ఈ వార్త మెహ్‌రాన్‌కు తెలియగానే అతడు తన సైన్యాన్ని తీసుకొని కోటలను వదిలి పారిపోయాడు. ఓటమిని అంగీకరించి పారిపోయిన వచ్చిన సైన్యం ఆ కోటలలో చేరి తల దాచుకున్నారు. హజ్రత్ ఖాలిద్ రజి వారిని కూడ ముట్టడి చేశారు. అందుకు వారు హజ్రత్ ఖాలిద్ రజిను అభయాన్ని కల్పించండి అని వేడుకున్నారు. కాని వారు రజి అందుకు అంగీకరించలేదు. అందువలన వారు హజ్రత్ ఖాలిద్ రజి తీర్మానాన్ని అంగీకరిస్తూ ఆయుధాలను సమర్పించారు. ఖాలిద్ రజి వారందరిని ఖైదీ చేశారు. ముసల్మానులతో యుద్ధం చేసిన ఉఖ్బా మరియు కోటల ఉన్న అతని సైనికులందరిని హతమార్చినారు. కోటలో ఉన్న సాధారణ ప్రజలు బందించబడ్డారు. కోటలో ఉన్న సామాగ్రిని యుద్ధ సంపదగా స్వీకరించారు. ఖాలిద్ రజి కోటలోని చర్చిలో 40 మంది యువకులను పట్టుకున్నారు. వారందరిని క్రైస్తవులు బాకీదారులుగా బంధించారు. ఈ యువకులందరు అరబ్ జాతికి చెందిన వారే. ఈ యువకులకు ఇస్లాం చరిత్రలో చాలా ప్రాధాన్యత సంతరించుకున్నది. అందుకు కారణం తరువాత కాలంలో వీరి సంతానంలో నుండి గొప్ప గొప్ప వీరులు జన్మించారు. వారు ఆ కాలంలో మరియు తరువాత కాలంలో ఎన్నడు చెరిగిపోని చారిత్రక ముద్రను వేశారు. ఆ యువకులలో ముహమ్మద్ బిన్ సీరీన్ గారి తండ్రి అయినా సీరీన్‌గారు, మూసా బిన్ నసీర్ గారి తండ్రి నసీర్ గారు, హజ్రత్ ఉస్మాన్ రజి స్వతంత్ర బానిస హమ్రాన్ కూడ ఉన్నారు. సీరీన్ ఇరాక్ కు చెందిన వారు. అయిను త్తమర్ యుద్ధంలో ఖైదీ చేయబడ్డాడు. మరియు హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి గారి బానిసగా కొనసాగాడు. అతడు చాలా గొప్ప కళాకారుడు. వారు హజ్రత్ అనస్ రజికు లేఖనం నేర్పిస్తూ స్వతంత్రతను పొందారు. వారి కుమారుడి పేరే ముహమ్మద్ బిన్ సీరీన్. ప్రముఖ అనుచర అనుచరుడిగా గుర్తింపు పొందారు. తఫ్సీర్, హదీస్, ఫిఖా మరియు కలల భావాల వంటి విద్యలకు నాయకుడిగా నిలిచారు. యుద్ధంలో ఖైదింగా బంధించబడిన వ్యక్తి కుమారుడే ఈ ముహమ్మద్ బిన్ సీరీన్. ఆ తరువాత వారు స్వతంత్రతను పొందారు. మరొకరు నుసర్ వీరు మూసా బిన్ నుసర్ గారికి తండ్రి. వీరు బనూ ఉమయ్యకు చెందిన ఖైదీలలో ఒకరు. బనూ ఉమయ్యకు చెందిన ఎవరో ఒక వ్యక్తివీరికి స్వతంత్రాన్ని కల్గించారు. వీరు కూడ తన కుమారుడైన మూసా వలన ప్రాచుర్యం పొందారు. మూసా బిన్ నుసర్ ఉత్తర ఆఫ్రీకాలో పేరు ప్రఖ్యాతలు గడించారు. అంతేగాకా తారీఖ్ బిన్ జియాద్‌తో కలిసి స్పేయిన్‌లో ఇస్లామీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటలో కీలక పాత్రను పోషించారు. మరొకరు హమ్రాన్ బిన్ అబ్బాన్. వీరు కూడ అయినుత్తమర్ యుద్ధంలో ఖైదిగా పట్టుబడ్డారు. వీరు యూదజాతికి చెందిన వారు. వీరు కూడ ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ ఉస్మాన్ రజి వారికి స్వాతంత్రమును కల్పించారు.

హజ్రత్ ఉస్మాన్ రజి గారి ప్రత్యేక సాన్నిహిత్యంను పొందినవారిలో వీరు ఒకరు. హిజ్రి 41వ సంవత్సరంలో కొంత కాలం బస్రాకు అమీర్‌గా నియమించబడ్డారు. ఆ తరువాత బనూ ఉమయ్య ప్రభుత్వంలో చాలా గొప్ప పేరు ప్రతిష్టలను సంపాదించుకున్నారు. హజ్రత్ ఖాలిద్ రజి విజయ శుభవార్తను, మరియు యుద్ధ సంపదలో నుండి 5వ భాగాన్ని హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపించారు.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 246, జికర్ ఫతహ్ అయిను త్తమర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహూరూత్ 2006) (సీరుస్సహాబ సంపుటి 3, పుట 277-278, దారుల్ ఇషాఅత్ కరాచీ) ( ఫుతూహుల్ బల్దాన్ అనువాదం, పుట 325, 346) ( ముఅర్రతు జమాన్ ఫి త్తారీఖుల్ అయాన్, భాగం 6, పుట 228, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ )( తారీఖే తిబ్రి, సంపుటి 3, పుట169,524, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహూరూత్)

అంబార్ మరియు అయినుత్తమర్ విజయం తరువాత ఖాలిద్ రజి వలీద్ బిన్ ఉఖ్బాకు 5వ భాగంను ఇచ్చి విజయ శుభవార్తను హజ్రత్ అబూబకర్ రజికు అందజేయమని పంపించారు. వారు మదీనా చేరుకొని వారికి పరిస్థితులన్నింటిని గూర్చి వివరించారు. ఆపై ఇలా అన్నారు. ఖాలిద్ రజి మీ ఆదేశాన్ని కాదని, హీరాను వదిలివేసి అంబార్ మరియు అయినుత్తమర్‌పై దాడి చేయడానికి గల కారణమేమనగా వారు రజి ఒక సంవత్సరం పాటు హీరాలోనే బస చేశారు. వారిని హీరాలోనే ఉండమని హజ్రత్ అబూబకర్ రజి వారిని ఆదేశించారు. కాని వారు మాత్రం ఇలా యుద్ధం చేశారు. అట్టి పరిస్థితులలో అలా చేయడమే సమంజసంగా అనిపించింది. ఎందుకనగా అయాజ్ ఎప్పుడు దోమతుల్ జందల్ నుండి హీరాకు వచ్చి ఖాలిద్ రజికు సహాయం చేస్తాడో తెలియలేదు. చాలా ఆలస్యమైంది. అయాజ్ అక్కడికి చేరుకోలేదు. హజ్రత్ అబూబకర్‌రజి అయాజ్ అలసత్వం వలన ఆలోచనలో

పడ్డారు. వారు ముసల్మానుల ఓర్పును బలహీనపరుస్తున్నారని గ్రహించారు. ఒకవేళ శత్రువులకు ఖాలిద్ రజి ఇరాక్‌లో ప్రదర్శించిన వీరత్వం, సాహసంలను గూర్చి తెలిసిన కూడ అయాజ్ యొక్క బలహీనతల వలన తప్పకుండా ప్రయోజనాన్ని పొందుతూ ముసల్మానులకు చాలా నష్టాన్ని కల్గించేవారు. (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి అక్బర్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 325, ఇస్లామీ కుతుబ్ ఖాన లాహెూర్)

ఆ తరువాత దోమతుల్ జిందల్ యుద్ధం. ఈ యుద్ధం కూడ హిజ్రి 12వ సంవత్సరంలో జరిగింది. దోమతుల్ జిందల్ దిమిష్కస్ నుండి 5 రాత్రుల దూరంలో, మదీనా నుండి 15 రాత్రుల దూరంలో ఉన్నది. అనగా ఆ కాలం నాటి ప్రయాణాల దృష్ట్యా. సిరియా దేశానికి చెందిన ఈ నగరం మదీనాకు చాలా దగ్గరిలో ఉన్నది. హజ్రత్ ఇయాజ్ బిన్ ఘనమ్ ను హజ్రత్ అబూబకర్ రజి దోమతుల్ జందల్‌కు వెళ్ళమని ఆదేశించిన కూడ వారికి చాలా కాలం వరకు శత్రువులను ఎదుర్కొవలసి వచ్చినందున హజ్రత్ ఖాలిద్ రజిను కలువలేక పోయారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వలీద్ బిన్ ఉఖ్బాను అయినుల్ త్తమర్ యుద్ధ విజయ శుభవార్తను హజ్రత్ అబూబకర్ రజి సన్నిధకి అందజేయమని పంపినప్పుడు హజ్రత్ అబూబకర్ రజికు అయాజ్ విషయంలో కొంత ఆందోళన కల్గింది. అందువలనే వారు రజి వలీద్ బిన్ ఉఖ్బాను అయాజ్ కు సహాయం అందించమని పంపించారు.

(అబూబకర్ అసిద్ధీఖుల్ అవ్వలుల్ ఖులఫా ౹్రాషిదీన్ ముహమ్మద్ రజా పుట 124, దారుల్ అహ్యల్ కుతుబుల్ అరబియ్యతు 1950)

వలీద్ బిన్ ఉఖ్బా హజ్రత్ అయాజ్ రజికు వద్దకు చేరుకొని చూడగా శత్రువులు హజ్రత్ అయాజ్ రజిపై నలువైపుల నుండి దాడులు చేస్తుండగా వారు శత్రువులను చుట్టుముట్టారు. వారి దారులను మూసివేశారు. వలీద్ బిన్ ఉఖ్బా హజ్రత్ అయాజ్ రజితో ఇలా అన్నారు. కొన్ని సందర్భాలలో ఎక్కువ మంది సైనికుల కంటే ఒక వివేకమైన సలహా చాలా ప్రయోజనాన్ని కల్గిస్తుంది. అందుకే వారు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వద్దకు ఒక రాయబారిని పంపించి సహాయాన్ని యాచించారు. హజ్రత్ అయాజ్ రజికు వలీద్ మాటను వినడం తప్ప మరొక దారి లేకుండెను. ఎందుకనగా వారు దోమతుల్ జందల్ చేరుకొని సంవత్సరం గడుస్తుంది. అయినా ఇప్పటి వరకు విజయానికి చెందిన ఎలాంటి సంకేతాలు కనిపించడం లేవు. హజ్రత్ అయాజ్ రజి అలాగే చేశారు. వారి రాయబారి సహాయంను ఆర్జించడం కోసం హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు చేరుకున్న సమయానికి వారు అయిను త్తమర్ ను జయించారు. అందువలన వారు వారి ఆందోళనను తగ్గించడం కోసం ఆ రాయబారికి ఒక లేఖను ఇచ్చి పంపించారు. లేఖలో ఈ విధముగా వ్రాసి ఉన్నది: కొంత సమయం వేచి ఉండుము. సింహాల వంటి వారు స్వారి చేస్తున్న ఒంటెలు, గుర్రాలు నీ వద్దకు త్వరలోనే చేరుతాయి. ఖడ్గాలు తళతళలాడు చుండును. తండోపతండాలుగా సైనికులు చేరుకుంటున్నారు. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి దోమతుల్ జిందల్‌కు ప్రయాణం కావడాన్ని గూర్చి ఇలా గలదు. హజ్రత్ ఖాలిద్ రజి అయినుత్తమర్‌ను జయించిన తరువాత అక్కడ అవీమ్ బిన్ కాహిల్ అస్లమీని అధికారిగా నియమించారు. స్వయముగా తన సైన్యాన్ని తీసుకొని అయినుత్తమర్ నుండి దోమతుల్ జిందల్‌కు బయలుదేరినారు. 300 మైళ్ళ దూరంలో ఈ ప్రయాణాన్ని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి 10 రోజులలో చాలా తక్కువ సమయంలో పూర్తి చేశారు.

దోమతుల్ జందల్ ప్రజలకు హజ్రత్ ఖాలిద్ రజి వస్తున్న విషయం తెలిసింది. అందుకు వారు తమ మిత్రపక్షకులైన తెగలవారిని సహాయం కోసం పిలిచారు. ఆ తెగల వారు తమ మిత్ర పక్షమైన ఇతర అనేక తెగలవారిని సహాయం కోసం పిలిచారు. గతంలో హజ్రత్ అయాజ్ రజి వారిని అణిచివేయడానికి ప్రయత్నించినప్పుడు ఉన్న సంఖ్య కంటే ఇప్పుడు వారి సంఖ్య చాలా ఘననీయంగా పెరిగిపోయింది. దోమతుల్ జందల్ సైన్యం రెండు భాగాలుగా విడిపోయింది.

(హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం, పుట 290-291)(తారీఖే తిబ్రి, అబూ జఅఫర్ ముహమ్మద్ బిన్ జరీర్, సంపుటి 2, పుట 324-325, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (సయ్యదినా అబూబకర్ సిద్ధీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి రచయిత అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం ఉర్దూ, పుట 418, ఫుర్ఖాన్‌ట్రస్ట్ ముజఫర్ ఘడ్)

సైన్యానికి ఇద్దరు సేనాధిపతులున్నారు. ఒకరిపేరు ఉకైదర్ బిన్ అబ్దుల్ మాలిక్ మరియు రెండవ వ్యక్తి పేరు జోదీ బిన్ రబీఅ. వారికి హజ్రత్ ఖాలిద్ రజి రాకను గూర్చి సమాచారం తెలియగానే వారిలో విభేదాలు పొడచూపాయి. ఈ క్రమంలో ఉకైదర్ వారితో ఇలా అన్నాడు. ఖాలిద్ గురించి నాకు బాగా తెలుసు. అతనిని మించి విజయాన్ని పొందిన వారు మరెవరు లేరు. అతనిని మించి చురుకుగా యుద్ధం చేయువారు మరొకరు లేరు. కావున మీరు నా మాట వినండి. వారితో సంధిని కుదుర్చుకోండి. కాని అందుకు వారు అంగీకరించలేదు. అప్పుడు ఉకైదర్ అలాగైనచో నేను ఖాలిద్‌తో యుద్ధం చేయుటకు మీకు సహకరించను. ఇక మీ ఇష్టం, మీరే చూసుకోండి. ఇలా చెప్పిన తరువాత అక్కడి నుండి అతడు వెళ్ళిపోయాడు. ఈ విషయం హజ్రత్ ఖాలిద్ రజికు తెలిసింది. వారు ఉకైదర్‌ను పట్టుకోవడానికి ఆసిం బిన్ అమర్‌ను పంపించారు. సంధికి కొరకు వారు సుముఖముగా లేనందున ఆ సైన్యాన్ని వీడి అతడు వెళ్ళిపోయాడు. తన ప్రాంతం వైపు వెళ్ళుచున్నాడు. ఈ క్రమంలో ఆసిమ్ ఉకైదర్‌ను పట్టుకున్నాడు. అందుకు ఉకైదర్ మీరు నన్ను మీ నాయకుడైన ఖాలిద్ వద్దకు తీసుకవెళ్ళండి అని అన్నాడు. అందుకు వారు హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు తీసుకవెళ్ళారు. వారు ఉకైదర్‌ను హతమార్చారు. అతని సామాగ్రిని కూడ ఆదీన పర్చుకున్నారు. (తారీఖే తిబ్రి, అబూ జఅఫర్ ముహమ్మద్ బిన్ జరీర్, సంపుటి 2, పుట 325, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

ఇక్కడ తలెత్తు ప్రశ్న ఏమిటనగా, ఉకైదర్‌ను బంధించిన తరువాత ఎందుకు హత్య చేశారు?. అందుకు గల కారణమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధ సమయంలో హజ్రత్ ఖాలిద్ రజిను ఉకైదర్ వైపు పంపించారు. వారు అతనిని బంధించి తీసుకవచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిపై సానుభూతిని కనబర్చుతూ వదిలి వేశారు. అతనితో ఒక ఒప్పందాన్ని వ్రాయించుకున్నారు. కాని అతడు ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించాడు. అంతేగాకా అతడు మదీనా ప్రభుత్వానికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేశాడు. (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం, పుట 327-328, ఇస్లామీ కుతుబ్ ఖాన లాహెూర్)

ఎప్పుడైతే ఉకైదర్‌కు హజ్రత్ ఖాలిద్ రజి దోమతుల్ జిందల్ వస్తున్నట్లుగా తెలిసిందో అప్పుడే అతడు తన జాతి ప్రజలను వదిలి పారిపోయాడు. హజ్రత్ ఖాలిద్ రజికు దోమతుల్ జందల్ చేరుకొను మార్గంలోనే ముందుగా తెల్పినట్లుగా అతడు పారిపోయిన విషయం తెలిసింది. కనుక వారు రజి ఆసిం బిన్ అమర్‌ను అతనిని పట్టుకరావడం కోసం పంపారు. వారు రజి ఉకైదర్‌ను బంధించి తీసుక వచ్చారు. అతని గత తప్పిదాల వలన హజ్రత్ ఖాలిద్ రజి అతనికి మరణశిక్ష విధించమని ఆదేశించారు. ఫలితముగా అతడు మరణించాడు. ఈ విధముగా అల్లాహ్ తాలా ఆ ద్రోహిని, మోసగాడిని అతడి మోసాల వలనే నాశనం చేశాడు.

(సయ్యదినా అబూబకర్ సిద్ధీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి, డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం పుట 419)

కొన్ని కథనాల ప్రకారం తెలియు విషయమేమనగా, అతనిని బంధించి మదీనాకు తీసుకవచ్చారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో అతనిని విడుదల చేయడమైనది. అప్పుడు అతడు మదీనా నుండి ఇరాక్‌కు వెళ్ళిపోయాడు. అక్కడ అయినుల్ త్తమర్ ప్రాంతానికి చెందిన దోమతుల్ నివాసం ఉన్నాడు. చివరి వరకు అక్కడే ఉండిపోయాడు. (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం, పుట 328, ఇస్లామీ కుతుబ్ ఖాన లాహెూర్) ఇవి రెండు కథనాలు.

మొత్తానికి దోమతుల్ జందల్ ప్రజలతో చేసిన యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొనబడింది. హజ్రత్ ఖాలిద్ రజి ముందుకు చేరుకొని దోమతుల్ జందల్‌కు చేరుకున్నారు. హజ్రత్ ఖాలిద్ రజి దోమను తమ మరియు హజ్రత్ అయాజ్ రజిల సైన్యం మధ్యలోకి తీసుకున్నారు. దోమతుల్ ప్రజలకు సహాయం అందించుటకు క్రైస్తవంను స్వీకరించిన అరబ్‌లు వచ్చారు. వారందరు కోటలకు చుట్టు ప్రక్కల బయటి వైపునే ఉన్నారు. ఎందుకనగా కోటలో వారి కొరకు చోటు లేకుండెను. హజ్రత్ ఖాలిద్ రజి పూర్తి శ్రద్ధతో తమ సైన్యాన్ని క్రమబద్ధీకరిస్తుండగా దోమతుల్‌కు చెందిన నాయకులు కోటలో నుండి బయటికి వచ్చి హజ్రత్ ఖాలిద్ రజి పై దాడి చేశారు. ఇరువర్గాల మధ్యలో భీకర యుద్ధం జరిగింది. చివరికి హజ్రత్ ఖాలిద్ రజి మరియు అయాజ్ రజి లు తమ ప్రత్యర్థులను ఓడించారు. హజ్రత్ ఖాలిద్ రజి జోది అనే నాయకుడిని, హజ్రత్ అఖ్రఅబిన్ హాబిస్ రజి వదీఅ అనే నాయకుడిని బంధించారు. వీరు ఇరువురు కలబ్ తెగకు చెందిన నాయకులు. మిగిలిన వారు ఓటమిని చూసి కోటలోకి పారిపోయి కోట ద్వారాలను మూసుకున్నారు. కాని కోటలో అందరికి అవకాశం లేకుండెను. కోటలో చోటు నిండిపోగానే కోటలో ఉన్నవారు కొందరికి కోట బయటికి పంపించి కోట ద్వారాలు మూసివేశారు. అందువలన బయట ఉన్నటు వంటి ప్రజలు ఆందోళనకు గురైనారు.

ఆ సమయంలో ఆసిం బిన్ అమర్ ఇలా అన్నారు: ఓ బనూ తైమీమ్ ప్రజలారా! మీ మిత్రపక్షమైన కలబ్ తెగవారికి సహాయాన్ని అందించండి. వారికి రక్షణ కల్పించండి. ఎందుకనగా వారికి సహాయం చేయు ఇలాంటి అవకాశం ఇకముందు ఎన్నడు కూడ లభించదు. ఈ పిలుపును విన్న తరువాత బనూ తైమీమ్ వారికి సహాయం చేశారు. ఆ రోజు ఆసిం వారికి అభయాన్ని ఇవ్వడం వలన వారి ప్రాణాలు కాపాడ బడ్డాయి. హజ్రత్ ఖాలిద్ రజి కోటలోకి పారిపోతున్న వారిని వెంబడించసాగారు. దొరికిన వారినందరిని హతమార్చుగా వారి శవాలతో కోట ద్వారాలు కూడ కనిపించ కుండా పోయాయి. ఆ తరువాత జోది నాయకుడితో పాటు అతని ఖైదీలను కూడ హతమార్చడం జరిగింది. కేవలం కలబ్ తెగకు చెందిన ఖైదీలు మాత్రమే ప్రాణాలతో ఉండిపోయారు. ఎందుకనగా ఆసిం బిన్ అమర్ వారికి అభయాన్ని ఇచ్చామని తెలిపారు. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి కోట ద్వారాలను పదే పదే పరిశీలించ సాగారు. చివరికి వాటిని పగలగొట్టారు. ముసల్మానులు కోటలోకి దూసుకెళ్ళారు. యుద్ధంలో పాల్గొన్న వారందరిని హత్య చేశారు. యువకులను ఖైదీ చేశారు.

(తారీఖే తిబ్రి, అబూ జాఫర్ ముహమ్మద్ బిన్ జరీర్, సంపుటి 2, పుట 325, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

విజయం తరువాత హజ్రత్ ఖాలిద్ రజి అఖ్రఅ బిన్ జాలిస్‌ను తిరిగి అంబార్‌కు వెళ్ళమని ఆదేశించారు. ఆపై స్వయముగా వారు దోమతుల్ జందల్‌లో బస చేశారు. (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి, ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 293)

దోమతుల్ జందల్ విజయం వలన ముసల్మానులకు యుద్ధం విషయంలో చాలా గొప్ప ప్రావీణ్యత లభించింది. ఎందుకనగా దోమతుల్ జందల్ ఉన్నటు వంటి ప్రాంతం శత్రువులు మూడు వైపుల నుండి దాడులు చేయుటకు అనుకూలంగా ఉన్నటు వంటి మార్గాలున్నాయి.

దక్షణ దిశలో అరబ్ ద్వీపము, తూర్పు దిశలో ఇరాక్ వాయువ్వ దిశలో సిరియాలున్నాయి. ఉనికి పరంగా చూసినచో ఈ నగరం హజ్రత్ అబూబకర్ రజి మరియు వారి సైన్యాన్ని ఆకట్టుకున్నట్లుగా ఉన్నది. పైగా ఇరాక్ ఆదిఫత్యానికి అనుకూలంగా ఉన్నది. సిరియా సరిహద్దు ప్రాంతాలలో ఉన్నది. ఈ కారణం చేతనే హజ్రత్ అయాజ్ రజి దోమతుల్ జందల్ నుండి బయటికి రాలేక పోయారు. అక్కడే స్థిరముగా ఉండిపోయారు. పైగా హజ్రత్ ఖాలిద్ రజి ఎప్పుడు చేరుకుంటారు అని ఎదురు చూడసాగారు. ఒకవేళ దోమతుల్ జందల్ ముసల్మానుల ఆధీనంలో లేనిచో ఇరాక్‌లో ముసల్మానుల సైనికులకు భయానక పరిస్థితులను ఎదుర్కొవలసి వచ్చేది. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం పుట 419-420)

హసీద్ మరియు ఖనాఫిస్ యుద్ధాల ప్రస్తావన: హసీద్ కూఫా మరియు సిరియాల మధ్యలో ఉన్నటు వంటి ఒక చిన్న పాటి లోతట్టు ప్రాంతం. ఖనాఫస్ ఇరాక్ వైపు ఉన్నటు వంటి అంబార్ కు సమీపంలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం. మరల ఇలా పేర్కొనబడింది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి దోమతుల్ జందల్‌లో ఉన్నారు. అరబ్బేతరులు నిరంతరంగా హజ్రత్ ఖాలిద్ రజికు వ్యతిరేకముగా, ముసల్మానులకు వ్యతిరేకముగా కుట్రలకు పాల్పడుచున్నారు. ఉఖ్బా యుద్ధానికి ప్రతీకారం తీర్చుకోవడానికి అరబ్ ప్రాంతానికి చెందిన అరబ్‌లు అరబ్బేతరులతో ఒప్పందాలు, కట్టుబాట్లు చేసుకోసాగారు. ఈ క్రమంలోనే బాగ్దాద్ నుండి జర్ మెహర్ మరియు అతనితో పాటు రోజుబాలు అంబార్ వైపు బయలుదేరినారు. ఇరువురు హసీద్ మరియు ఖనాఫిస్‌లో కలుసుకోవాలని వాగ్దానం చేసుకున్నారు. హీరలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి గారి ఉపాధ్యాక్షుడు ఖఅఖాఅ బిన్ అమర్ రజికు ఈ విషయం తెలియగానే వెంటనే వారు ఉఆబిద్ బిన్ ఫద్‌ను హసీద్‌కు చేరుకొమ్మని ఆదేశించారు. మరియు ఉర్వా బిన్ జఅద్‌ను ఖనాఫస్‌కు చేరుకొమ్మని పంపించారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి దోమతుల్ హీరకు తిరిగి వచ్చేసరికి వారికి కూడ ఈ విషయం తెలిసింది. ఆ సమయంలో హజ్రత్ ఖాలిద్ రజి మదాయిన్‌లపై యుద్ధం చేయాలని నిశ్చయించుకున్నారు. కాని ఇక్కడికి చేరుకోగానే తెలిసిన సమాచారాన్ని బట్టి వారు హజ్రత్ ఖఅఖాఅ బిన్ అమర్ రజి మరియు అబూ లైలాలను రోబజ మరియు జర్ మహెర్‌లను అడ్డుకోవడానికి పంపించారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వద్దకు అమరుల్ ఖైస్ కల్‌బి కి చెందిన ఒక లేఖ చేరుకుంది. వీరు ఖజాఅ మరియు కలబ్ తెగలపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వార నియమించబడిన అమీర్‌లు. హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో కూడ వీరు ఇస్లాంపై నిలకడగానే ఉన్నారు. వారి లేఖ వచ్చింది. అందులో హుజైల్ బిన్ ఇమ్రాన్ మసీఖ్‌లో మరియు రబిఅ బిన్ బజీర్ సనా మరియు బషర్‌లో సైన్యాన్ని ప్రోగుచేస్తున్నట్లుగా, వీరందరు ఉఖ్బా యుద్ధానికి ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నిస్తూ ఉద్రేకంతో రోజ్‌బ మరియు జర్‌మెహ్‌ర్ ప్రాంతాలలో సైన్యాన్ని మొహరించారనే సమాచారం గలదు. ఈ విషయం తెలియడంతోనే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హీరా ప్రాంతానికి అయాజ్ బిన్ ఘనమ్ రజిను తమ ఉపాధ్యాక్షుడిగా నియమించి స్వయముగా సైన్యాన్ని తీసుకొని బయలుదేరినారు. వారు రజి ఖనాఫిస్ వెళ్ళడానికి ఖఅఖాఅ మరియు అబూలైలాలు ఎంచుకున్న మార్గాన్నే ఎంచుకున్నారు. వారు రజి అయినుల్ త్తమర్‌లో ఇరువురిని కలిసారు. అక్కడికి చేరుకొని వారు హజ్రత్ ఖఅఖాఅ రజిను సైన్యాధ్యక్షుడిగా నియమించి, వారిని హసీద్ వైపు పంపించారు. అబూ లైలాను ఖనాఫస్ వైపు పంపించారు. ఆపై శత్రువులను వారిని రెచ్చగొట్టే వారందరిని బంధించి ఒకచోట ఏకం చేయమని వారి ఇరువురిని ఆదేశించారు. ఒకవేళ ఒకచోట ఏకం కానిచో వారిపై అక్కడే యుద్ధాన్ని ప్రకటించండి అని కూడ ఆదేశించారు. హజ్రత్ ఖఅఖాఅ రజి జర్ మెహ్‌ర్ మరియు రోజ్‌బాలు ఎలాంటి కదలికలకు పాల్పడడం లేదని చూసివారు హసీద్ వైపు బయలు దేరినారు. ఇటువైపు ఉన్నటు వంటి అరబ్ మరియు అరబ్బేతర సైన్యానికి రోజ్‌బా నాయకత్వం వహిస్తున్నారు. ఖఅఖాఅ అతని వైపు వైపు వస్తున్న విషయం తెలుసుకున్న రోజ్‌బా జర్ మెహ్‌ర్‌ను సహాయం కోరాడు. జర్ మెహర్ తన సైన్యానికి ఒక ఉపాధ్యాక్షుడిని నియమించి స్వయముగా జర్‌బాకు సహాయం చేయుటకు బయలుదేరినాడు. హసీద్‌లో ఇరు పక్షాల మధ్యలో భీకర యుద్ధం జరిగింది. చాలా తీవ్ర రూపాన్ని దాల్చింది. అల్లాహ్ తాలా అరబ్బేతరులలో అనేకులను హతమార్చినాడు. ఖఅఖాఅ జర్‌మెహ్‌ర్‌ను హతమార్చినారు. మరోవైపు జర్‌బా కూడ చంపబడ్డాడు. ఈ యుద్ధంలో చాలా యుద్ధ సంపద ముసల్మానుల చేతికి జిక్కింది. హసీద్ నుండి పారిపోయిన ప్రజలు ఖనాఫస్‌లో ఏకమయ్యారు. కావున ఖనాఫస్ యుద్ధంను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. అబూ లైలా తన సైన్యాన్ని మరియు సహాయ పటాలమును తీసుకొని ఖనాఫస్ వైపు బయలు దేరినారు. హసీద్‌లో ఓటమిని చవి చూసిన సైన్యం జర్ మెహ్‌ర్ ఉపాధ్యక్షుడి వద్దకు చేరుకున్నది. అక్కడికి కూడ ముసల్మానులు వస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకొని అక్కడ ఉన్నటువంటి సైన్యం మొత్తం మసీఖ్ ప్రాంతానికి పారిపోయింది. అక్కడి నాయకుడి పేరు హుజైల్. ఖనాఫిస్‌ను జయించుటకు అబూలైలాకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. ఆ విజయాలన్నింటిని గూర్చి వారు హజ్రత్ ఖాలిద్ రజికు అందించారు. (తారీఖే తిబ్రి సంపుటి 2, పుట 325-326, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ బెహ్రూత్) (ముఅజముల్ బల్దాన్ సంపుటి2, పుట 307, 446)(అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 205, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

ముస్సైఖ్ యుద్ధం: హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికు హసీద్ మరియు ఖనాఫిస్ ప్రజలు పారిపోయిన విషయం తెలియడంతో వారు రజి హజ్రత్ ఖఅఖాఅ రజి, అబూ లైలా ఉబైద్ మరియు ఉర్వాలకు ఒక లేఖ వ్రాసారు. అందులో వారు ఒక నిర్ణయిత రాత్రి సమయంలో ముస్సైఖ్‌లో వారిని కలుసుకుంటానని వాగ్దానం చేశారు. ముస్సైఖ్ హౌరాన్ మరియు ఖిల్లత్ రాజ్యాల మధ్యలో ఉన్నటు వంటి నగరం. హౌరాన్ కూడ దిమిష్కస్‌కు సమీపంలో ఉన్నటు వంటి విశాలమైన రాజ్యం. అందులో అసంఖ్యాకమైన నగరాలు మరియు వ్యవసాయ భూములున్నాయి. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి అయినుత్తమర్ నుండి ముస్సైఖ్‌కు బయలుదేరినారు. నిర్ణయిత అట్టి రాత్రి సమయానికి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి మరియు వారి ఇతన సేనాధిపతులు కలిసి ముస్సైఖ్‌పై దాడులు చేశారు. హుజైల్ అతని సైన్యం మరియు తలదాచుకన్న వారందరిపై మూడువైపుల నుండి మూకుమ్మడిగా దాడి చేశారు. హుజైల్ కొంత మంది సైనికుల సహాయంతో ప్రాణాలు కాపాడుకుంటూ పారిపోయాడు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 326, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (ఫ్రాంగ్ సీరత్ పుట 109, జవార్ అకాడమి కరాచి)

ఈ యుద్ధ సమయంలో ముస్సైఖ్‌లో నివాసం ఉంటున్న ఇద్దరు ముసల్మానులు ఇస్లామీయ సైన్యం చేతిలో చనిపోయారు. వారి వద్ద హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి అనుగ్రహించినటు వంటి అభయ నామ కూడ ఉన్నది. వారు మృతి


**<u>నూరుల్ ఇస్లాం శాఖ:</u>**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

చెందిన విషయం తెలియగానే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి వారి పరిహారం చెల్లించారు. కాని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి నిర్లక్ష్యం వలన జరిగిన ఈ చర్యకు వారిని కఠినముగా శిక్షించాలని హజ్రత్ ఉమర్ రజి పట్టుబట్టారు. వారు ముసల్మానులను ఎందుకు హతమార్చారు? అని హజ్రత్ ఉమర్ రజి చాలా ఆగ్రహానికి గురైనారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఎవరైతే శత్రువుల రాజ్యంలో శత్రువులతో కలిసి నివాసం ఉంటారో వారి పరిస్థితి ఇలాగే ఉంటుంది అనడంలో ఎలాంటి సంశయం లేదు. అలాంటి వారి పరిస్థితి ఇలాగే జరుగుతుంది. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి వారి పిల్లల పెంపకంను మరియు వారి మంచి చెడులను గూర్చి తగిన ఏర్పాట్లు శ్రద్దను తీసుకొమ్మని వసియ్యత్ చేశారు. (హజ్రత్ సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి హైకల్ పుట 311)(తారీఖే తిబ్రి సంపుటి 2, పుట 327, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

సనా మరియు జోమల్ ఘటనలు: జోమల్ ఒక ప్రాంతం. దానికి బషర్ అనే మరొక పేరు గలదు. ఇది సనా ప్రాంతం ప్రక్కనే ఉన్నది. అయినుల్ త్తమర్ యుద్ధంలో హత్యచేయబడిన ఉఖ్బా ప్రతికారం తీర్చుకోవడం కోసం రబిఅ బిన్ బజీర్ తన సైన్యాన్ని తీసుకొని సనా మరియు బిషర్‌కు చేరుకున్నారు. మరోవైపు హజ్రత్ ఖాలిద్ రజి ముస్సైఖ్ యుద్ధాన్ని ముగించుకొని ఖఅఖాఅ మరియు అబూలైలాలను తన కంటే ముందుకు పంపించారు. ఆపై మరల ఒక నిర్ణయిత సమయాన్ని తెలియజేస్తూ మనమందరం అక్కడ ముస్సైఖ్‌లో కలుసుకున్నట్లుగానే మూడు వేరు వేరు మార్గాల ద్వారా శత్రువులపై దాడులు చేద్దాం అని అనుకున్నారు. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి ముస్సైఖ్ నుండి బయలుదేరి, వివిధ ప్రాంతాలను దాటుతూ జమీల్‌కు చేరుకున్నారు. హజ్రత్ ఖాలిద్ రజి సనా నుండి ప్రారంభించారు. ఇక్కడే వారి ఇద్దరు మిత్రులు కూడ వారిని కలిసారు. ఆ ముగ్గురు కలిసి రాత్రివేళ మూడు వైపుల నుండి రబీఅ సైన్యంపై మరియు ఎంతో ఉత్సాహంతో ముసల్మానులతో యుద్ధం చేయడానికి వచ్చినటు వంటి వారిపై దాడి చేశారు. రాత్రి మొత్తం యుద్ధం చేశారు. ఖడ్గాలు చేత పట్టుకొని వారందరిని నామరూపాలు లేకుండా చేశారు. ఎవరు కూడ వారి పరిస్థితిని తెలియ జేయుటకు ప్రాణాలతో మిగలలేదు, పారిపోలేదు. వారి మహిళలను బంధించారు. యుద్ధ సంపదలో 5వ భాగాన్ని హజ్రత్ అబూబకర్ రజికు పంపించారు. మిగిలిన సంపదను ముసల్మానులలో పంచిపెట్టారు. ముస్సైఖ్ యుద్ధంలో ఓటమిని చవి చూసి తమ ప్రాణాలను కాపాడుకుంటూ తప్పించుకు పారిపోయిన హుజైల్ తన వాగ్ధానం ప్రకారం రబీఅ బిన్ బజీర్ సైన్యంలో కలిసిపోయాడు. ఆ తరువాత అతడు అక్కడి నుండి కూడ పారిపోయి జమీల్‌లో అతాబ్ వద్ద తల దాచుకున్నాడు. అతాబ్ ఒక పెద్ద సైన్యాన్ని తీసుకొని బషర్ ప్రాంతంలో బస చేశాడు. రబీఅ మరణ వార్త అతాబ్‌కు తెలియడానికి ముందే హజ్రత్ ఖాలిద్ రజి అతనిపై కూడ మూడు వైపుల నుండి దాడి చేశారు. ఈ యుద్ధంలో కూడ చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. అసంఖ్యాకమైన యుద్ధ సంపద ముసల్మానుల చేతికి లభించింది. హజ్రత్ ఖాలిద్ రజి అట్టి యుద్ధ సంపదను ముసల్మానులలో పంచిపెట్టారు. 5వ భాగాన్ని హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపించారు. హజ్రత్ ఖాలిద్ రజి బషర్ సమీపంలో ఉన్నటు వంటి మరొక ప్రాంతమైన రజాబ్ వైపు మళ్ళినారు. ఆ ప్రాంతానికి హిలాల్ బిన్ ఉఖ్బా నాయకత్వం వహిస్తున్నాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి అటు వైపు వస్తున్న వార్త తెలియగానే అతని సైన్యం అతన్ని వీడి వేరుగా వెళ్ళిపోయింది. ఏమి చేయాలో తోచని హిలాల్ దిక్కులేని స్థితిలో పారిపోయాడు. అలా ముసల్మానులు ఎలాంటి సమస్య లేకుండానే రజాబ్ ప్రాంతాన్ని ఆధీనపర్చుకున్నారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 327-328, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట 170, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

మరల ఫరాజ్ యుద్ధాన్ని గూర్చి ఈ విధముగా గలదు: ఫరాజ్ బస్రా మరియు యమామల మధ్యలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం. ఈ ప్రాంతంలో సిరియా, ఇరాక్ మరియు జజాయిర్ ప్రాంతాలకు చెందిన మార్గాలు కలుసుకుంటాయి. ఈ యుద్ధం హిజ్రి 12వ సంవత్సరం జుల్ ఖాయిదా మాసంలో ముసల్మానులు మరియు రోమన్‌ల మధ్యలో ఫరాజ్ ప్రాంతంలో జరిగింది. ఈ కారణం చేతనే ఈ యుద్ధానికి ఫరాజ్ యుద్ధమని పేరు వచ్చింది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి రజాబ్‌ను ఆధీన పర్చుకున్న తరువాత ఫరాజ్‌కు చేరుకున్నారు. ఈ మధ్య ప్రయాణ కాలంలో హజ్రత్ ఖాలిద్ రజికు అనేక యుద్ధాలను చేయవలసి వచ్చింది. ఈ కారణం చేత హజ్రత్ ఖాలిద్ రజి రమజాన్ మాసపు ఉపవాసాలను కూడ ఉండలేక పోయారు. ఖాలిద్ రజి చేయునట్టి అకస్మిక దాడులు మరియు వారి ముందు ఇతర తెగల సైన్యాలన్ని ఓటమిని చవిచూచు వార్తలు ఇరాక్ మొత్తం వ్యాపించాయి. ఎడారి ప్రాంతాలలో ఉండే తెగలవారు భయంతో కంపించ సాగారు. వారందరు ముసల్మానుల ముందు ఆయుధాలతో లొంగిపోయి, వారి అధికారాన్ని స్వీకరించడంలోనే తమ జీవితం ఉన్నదని నిశ్చయించుకున్నారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తన సైన్యంతో సహా ఫరాత్ నదీ తీరంతో పాటు ఉత్తర దిశలో గల ప్రాంతాల వైపు ముందుకు వెళ్ళడం ప్రారంభించారు. వారు చేరుకున్న ప్రతి చోట అక్కడి ప్రజలు వారితో సంధి చేసుకునేవారు. వారి అధికారాన్ని స్వీకరించేవారు. మొత్తానికి వారు ఫరాజ్ కు చేరుకున్నారు. అక్కడ సిరియా, ఇరాక్, ద్వీపపు దేశాల సరిహద్దులు కలుస్తున్నాయి. ఇరాక్ మరియు సిరియాలకు చాలా చివరిలో ఫరాజ్ నగరం ఉన్నది. ఒకవేళ అయ్యాజ్ బిన్ ఘనమ్ అదృష్టం బాగుండి వారు ముందే ఇక్కడి నుండి దోమతుల్ జందల్‌ను జయించినచో ఖాలిద్ రజికు ఇక్కడికి రావలసిన అవసరమే వచ్చేది కాదు. ఎందుకనగా ఇరాక్ మరియు సిరియా దేశాలను పూర్తి జయించడం హజ్రత్ అబూబకర్ రజి గారి ఉద్దేశం ఏ మాత్రం కాకుండెను. వారు రజి కేవలం అరబ్ సరిహద్దు ప్రాంతంతో కలియునట్టి ఇరాక్ మరియు సిరియాల సరిహద్దు ప్రాంతంలో పరిస్థితులు ఎల్లప్పుడు శాంతియుతంగా ఉండాలని, ఆయా మార్గాల ద్వారా ఈరానీయులు, రోమన్‌లు అరబ్‌పై దాడి చేయకుండాలని మాత్రమే కోరుకునేవారు. కాని అల్లాహ్ తాలాకు మాత్రం ఆ రెండు దేశాలు పూర్తిగా ముసల్మానుల ఆధీనంలోకి రావడం ఇష్టమై ఉండవచ్చును. అందుకే అతడు ఇలాంటి పరిస్థితులను ఏర్పాటు చేశాడు. అనగా హజ్రత్ ఖాలిద్ రజి ఇరాక్ తెగలవారందరిని తమ ఆధీనంలోకి తీసుకోవడం కోసం ఉత్తర దిశలో చాలా దూరం వరకు ప్రయాణించారు. ఆ విధముగా ముసల్మానులకు ఎగువ దిశలో నుండి సిరియాపై దాడి చేసే మార్గం కూడ తెరుచుకుంది.

ఈరానీ సరిహద్దులో నుండి రోమన్‌లపై దాడి చేయుటకు మార్గం తెరుచుకోవడం ఖచ్చితముగా దానిని ఒక అద్భుతంగా చెప్పుకోవచ్చును. ఈ ఆలోచన హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హుకు కూడ రాలేదు. ఈ ఘనత ఎలాంటి వీరుడి చేతికి లభించినదనగా అతనికి ప్రత్యన్మయముగా అరబ్‌లు గాని అరబ్బేతర మహిళలు గాని మరొకరిని జన్మింపజేయలేరు. హజ్రత్ అబూబకర్ రజి కూడ ఈ విషయాన్ని తెల్పినారు. ఫారజ్ ప్రాంతంలో హజ్రత్ ఖాలిద్ రజికు ఒక నెల మొత్తం ఉండవలసి వచ్చింది. ఇక్కడ కూడ వారు ఎంతో వీరత్వాన్ని, ధైర్యాన్ని, స్థిరత్వాన్ని పట్టుదలను చూపించారు. అందుకు వారికే వారే నిదర్శనం. వారికి నలువైపుల శత్రువులున్నారు. తూర్పుదిశలో ఈరానీయులు ఉన్నారు. వారు వారి రజి రక్తాన్ని త్రాగాలన్నంత ఉద్రేకంతో ఉన్నారు. పశ్చిమ దిశలో రోమన్‌లున్నారు. వారు ఇప్పుడు గాని ఖాలిద్‌ను అతని సైన్యాన్ని మట్టుబెట్టనిచో ఇకవారు సముద్రపు కెరటాల వలే దూసుకొస్తుంటారు, వారిని అడ్డుకోవడం సాధ్యం కాదని ఆలోచించ సాగారు. రోమన్‌లు మరియు ముసల్మానుల మధ్యలో కేవలం ఫరాత్ నదియే అడ్డుగా ఉన్నది. వీరు కాకుండా నలువైపుల అడవి జాతులకు చెందిన తెగలవారు కూడ ఉన్నారు. వారి గొప్పగొప్ప నాయకులను హతమార్చి వారి గుండెలలో ఆరిపోని ప్రతీకార జ్వాలను హజ్రత్ ఖాలిద్ రజి వెలిగించారు. ఇంతటి ప్రమాదకర స్థితి పట్ల హజ్రత్ ఖాలిద్ రజి ఏ మ్రాత్రం అశ్రద్ధగా లేరు. ఒకవేళ వారు కోరుకున్నచో హీరాకు తిరిగి వచ్చి మరల తమ బలాన్ని బలగాన్ని పెంచుకోనే ప్రయత్నం చేసేవారు. ఆపై రోమన్‌లతో యుద్ధం చేయడానికి కదం త్రొక్కేవారు. కాని వారు అలా చేయలేదు. ఎందుకనగా శత్రువులు ఎదురుగా ఉన్నచో ఖాలిద్ రజికు వారిని చూస్తూ మౌనంగా

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **అహాదీస్ బోధనలు** | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

ఉండలేక పోతారు. వారి స్వభావం అలాంటిది. వారి దృష్టిలో ఈరానీయులు, రోమన్‌లు, అడవిజాతికి చెందిన వారు ఎవరైన అందరు సంస్కరించబడ వలసిన వారే. వారు గతంలో శత్రువుల అసంఖ్యా సైన్యాన్ని చూసి భయపడలేదు, ఇక ముందు భయపడరు కూడ. అందుకే వారు చాలా పద్దతిగా ప్రణాళికతో యుద్ధానికి సన్నహాలు చేయసాగారు. రోమన్‌లకు ఇప్పటి వరకు ఖాలిద్ రజిను గూర్చి తెలియదు. వారి రజి యుద్ధ విధానం గూర్చి ఏ మాత్రం తెలియదు. ఇస్లామీయ సైన్యం ఫరాజ్‌లో ఏకమైంది. పూర్తిగా నెల మొత్తం రోమన్‌లకు ఎదురుగా గుడారాలను వేసుకొని కూర్చోవడం వలన వారికి చాలా ఉత్సాహం పెరిగిపోయింది. అందుకే వారు తమకు దగ్గరలో ఉన్నటు వంటి ఈరానీ పటాలముల నుండి సైన్యాన్ని సహాయం కోసం పిలిచారు.

అందుకు ఈరానీయులు ఎంతో సంతోషంగా రోమన్‌లకు సహాయం అందించుటకు ముందుకు వచ్చారు. ఎందుకనగా వారు ముసల్మానుల చేతిలో ముందే పరాజయాన్ని, అవమానాలను చవిచూశారు కనుక. ముసల్మానులు ఈరానీయుల వైభవాన్ని, ప్రతిష్టను తలక్రిందులు చేసి వారి గర్వాన్ని మట్టిలో కలిపారు. ఈరానీయులతో పాటు తఘ్లుబ్, ఇయాద్, నమర్ ప్రాంతాలకు చెందిన అరబి వంశ తెగలకు చెందిన వారు కూడ రోమన్‌లకు పూర్తిగా మద్దతు ప్రకటించారు. ఎందుకనగా వారు తమ నాయకులు, పాలకులు, ప్రధానమైన వ్యక్తుల మరణాన్ని ఇంకా మర్చిపోలేదు. అందుకే రోమన్‌లు, ఈరానీయులు, అరబ్‌వంశానికి చెందిన విభిన్న తెగలతో కూడిన ఒక గొప్ప సైన్యం ముసల్మానులతో యుద్ధం చేయడానికి బయలుదేరింది. ఫరాత్ నది వద్దకు చేరుకొని మీరు నదీ దాటి మా వద్దకు వస్తారా? లేక మేము నది దాటి మీ వద్దకు రావాలా? అని ప్రశ్నిస్తూ సందేశాన్ని పంపారు. అందుకు హజ్రత్ ఖాలిద్ రజి మీరే మా వైపు రండి, మీరు యుద్ధం చేయడానికి వచ్చారు కావున మా వైపు రండి అని సమాధానం పంపారు. అందుకు శత్రువు సైన్యాలు నదిని దాటి ముసల్మానుల వైపు చేరుకోవడం ప్రారంభించింది. ఈ సమయంలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తమ సైన్యానికి శత్రువులతో యుద్ధం చేయడానికి కావలసిన శిక్షణను చాలా బాగా ఇచ్చారు. ఆపై సైన్యాన్ని క్రమబద్ధీకరించు చున్నారు. ఇక యుద్ధం ప్రారంభం కావడానికి ముందు రోమన్ సైన్యాధిపతి తన సైన్యానికి తెగలవారందరు వేరు వేరుగా విడిపోండి, మీలో ఏ తెగవారు గొప్పగా విరోచితముగా యుద్ధం చేస్తారో సులువుగా తెలిసిపోతుందని ఆదేశించారు. అందుకు వారి సైన్యం మొత్తం తమ తమ నాయకులతో వేరు వేరుగా విడిపోయింది. యుద్ధం ప్రారంభం కాగానే హజ్రత్ ఖాలిద్ రజి తమ సైన్యానికి మీరు నలువైపుల నుండి శత్రువులను చుట్టు ముట్టండి, వారందరిని ఒకే చోట ఏకం చేయండి, వారిపై ఒకదాని తరువాత మరొకటిగా దాడులు చేస్తూ ఉండండి, వారికి సేదతీర్చుకునే అవకాశాన్ని ఇవ్వకండి అని ఆదేశించారు. మొత్తానికి అలాగే జరిగింది. ఇస్లామీయ సైన్యం రోమన్‌లను చుట్టు ముట్టి ఒకచోట ఏకం చేశారు. వారిపై ఒకదాని తరువాత మరొకటిగా దాడులు చేశారు. రోమన్‌లు మరియు వారి మిత్ర పక్షాల వారు భావించిందేమనగా, సైన్యాన్ని తెగలవారిగా వేరు చేసి వారిని ముసల్మానులపై దాడికి పంపి యుద్ధాన్ని ఎక్కువ సమయం కొనసాగించినచో ముసల్మానులు అలసిపోయి, నిస్సహాయ స్థితికి చేరుకుంటారు. అప్పుడు వారిపై పూర్తి బల ప్రయోగంతో దాడి చేసి ముసల్మానులను ఓడించవచ్చును అని అనుకున్నారు. కాని వారి ఆలోచన విధానం తప్పు అని, వారి పన్నాగమే తిరిగి వారిపై పడిందని తరువాత తేలింది.

ముసల్మానులు వారిని ఒకచోట ఏకం చేసి, వారిపై దాడులు ప్రారంభించగా శత్రువులు ముసల్మానుల దాడులను తట్టుకోలేక పోయారు. అందుకే త్వరగా ఓటమిపాలై యుద్ధ మైదానం నుండి పారిపోయారు. కాని ముసల్మానులు వారిని ఎందుకు వదిలి పెడుతారు. ముసల్మానులు వారిని వెంబడించారు. దొరికిన వారిని దొరికినట్లుగా హతమార్చినారు. ఈ యుద్ధంలో యుద్ధ మైదానంలో మరియు తరువాత పారిపోతున్న వారిని వెంబడించగా హతమైన వారి సంఖ్యను చూసినచో ఒక లక్షకు పైబడి ఉంటుందని చరిత్రకారులందరు ఏకీభవించారు. విజయం సాధించిన తరువాత హజ్రత్ ఖాలిద్ రజి ఫరాజ్ ప్రాంతంలో 10 రోజుల పాటు బస చేశారు. హిజ్రి 12వ సంవత్సరం జిల్ ఖాయిదా 25వ తేదిన వారు తమ సైన్యాన్ని హీరా ప్రాంతానికి తిరిగి బయలుదేరమని ఆదేశించారు.

(హజ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం, పుట 312-315 బుక్ కార్నర్ షోరూం, జిహ్లం) (తారీఖే త్రిబి, సంపుటి 2, పుట 328, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట276)

ఒక రచయిత ఈ యుద్ధంను గూర్చి విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొన్నాడు. ముసల్మానులు హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో మొదటి సారిగా రోమన్ మరియు ఈరానీయుల శక్తి వంతమైన మరియు వారి మిత్ర పక్షకులైన అనేక అరబ్ తెగల సైన్యంతో ఒకేసారి యుద్ధం చేశారు. అయినా కూడ ముసల్మానులకు ఎంతో గొప్ప విజయం లభించింది. నిస్సందేహంగా ఈ యుద్ధాన్ని మనం ఒక చారిత్రక మరియు శాసించదగిన యుద్ధంగా చెప్పుకోవచ్చును. నిజానికి ఇతర యుద్ధాలకు లభించినంత కీర్తి, ప్రతిష్టలు ఈ యుద్ధానికి లభించలేదు. కాని మొత్తానికి ఈ యుద్ధం ద్వారా శత్రువుల అంతర్గత శక్తి పూర్తిగా నాశనమైపోయింది. అది ఎడారి తెగల లేదా రోమన్‌ల లేదా ఈరానీయుల సైన్యానిదే కావచ్చును. ఇరాక్‌లో ఖాలిద్ సైఫుల్లాహ్ చేసిన యుద్ధాలు వాటిని అవే నిదర్శనం. ఆ యుద్ధాల తరువాత ఈరానీయుల కీర్తి, ప్రతిష్టలు అన్ని మట్టిలో కలిసిపోయాయి. ఆ తరువాత ముసల్మానులను భయభ్రాంతులకు గురి చేయు సైన్యశక్తి ఎన్నడు లభించలేదు.

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి. సేలాబి పుట 423)

మరొక చరిత్ర కారుడు ఫరాజ్ యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొన్నాడు. ఉల్లైస్‌లో ముసల్మానులకు లభించిన విజయం తరువాత ఈరానీ సైనికుల బలం అంతరించిపోయింది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ముందుకు దూసుకెళ్ళడం ప్రారంభించారు. వరుసగా అమ్షిషియా, హీరా, అంబార్, అయినుత్తమర్ మరియు దోమతుల్ జందల్‌లను జయించారు. చివరికి ఫరాజ్ ప్రాంతానికి చేరుకున్నారు. ఫరాజ్ ప్రాంతం ఫరాత్ నది తీరాన ఉన్నటు వంటి ఒక విశాలమైన రాజ్యం పేరు. ఈ రాజ్యం రోమన్ సామ్రాజ్య సరిహద్దుకు చాలా దగ్గరిలోనే ఉన్నది. ఇక్కడే రోమన్‌లు, ఈరానీయులు, మరియు క్రైస్తవాన్ని స్వీకరించిన అరబ్ తెగల కూటమితో ఏర్పడిన ఒక గొప్ప సైన్యం ముసల్మానులతో యుద్ధం చేసింది. కాని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి శత్రువులు అంత పెద్ద సైన్యాన్ని కూడ ఓడించారు. ఇరాక్ సామ్రాజ్య విజేయుడైన సయ్యదినా ఖాలిద్ బిన్ వలీద్ రజి ఇరాక్ సామ్రాజ్యం మొత్తాన్ని కేవలం ఒక సంవత్సరం రెండు మాసాల సమయంలోనే జయించారు. వారితో కేవలం 10వేల మంది సైన్యం మాత్రమే ఉండేది. బహుశా ఇంత మొత్తంలోనే ఇతర ముస్లిం సేనాధిపతుల వద్ద ముస్లిం సైన్యం ఉండవచ్చును. ఇంత తక్కువ సైన్యం అంత తక్కువ సమయంలో ప్రదర్శించిన ప్రదర్శన చరిత్ర పుటలలోనే అసాధారణ విజయంగా మిగిలిపోయింది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ప్రతి యుద్ధంలో పాల్గొనేవారు. వారు ఏలాంటి పరిస్థితులలో కూడ ఓటమిని చూడలేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశ ఆస్థానం నుండి వారికి సైఫుల్లాహ్ అనగా దేవుని ఖడ్గం అనే బిరుదు సత్కరించ బడింది. వారు ఆ బిరుదు యొక్క హక్కును నెరవేర్చినారు. ఆ తరువాత వారు రజి ఏయే ప్రాంతాలను జయించారో ఆయా ప్రాంతాలలో వారు ఎంత పటిష్టమైన వ్యవస్థను స్థాపించారనగా ప్రజలు ఈరానీ ప్రభుత్వానికి బదులుగా అరబ్ ప్రభుత్వాన్నే ఇష్టపడ సాగారు. మొత్తానికి ఇరాక్ చివరి యుద్ధం ఫరాజ్ ప్రాంతంలో లభించిన విజయప్రదమైన యుద్ధం. హజ్రత్ ఖాలిద్ రజి 10 రోజుల వరకు ఫరాజ్‌లోనే బసచేశారు. ఆ తరువాత సగం సైన్యాన్ని తీసుకొని సిరియాపై యుద్ధాన్ని ప్రారంభించారు.

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**
**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ఇరాక్ విజయం పై ఒకసారి దృష్టి సారించుదాం. ఈ విజయాలను గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఇరాక్‌పై యుద్ధం ప్రకటించడం చాలా గొప్ప విజయంగా చెప్పుకోవచ్చును. అక్కడ ముసల్మానులు తమ కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నటు వంటి మరియు ఆయుధాలు కల్గినటు వంటి ఈరానీయుల సైన్యాన్ని దాని బలాన్ని నాశనం చేసింది. కోలుకోలేని విధముగా ఓడింపజేసింది. గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఈరానీయుల సైన్యం తమ కాలంలో అతి పెద్ద మరియు బలవంతమైన శక్తి వంతమైన సైన్యంగా పేర్కొనబడేది. కాని సిద్ధీఖ్ కాలంలో ఎన్ని గొప్ప గొప్ప కార్యాలు జరిగాయి అనగా వాటికి ఉదాహరణను చరిత్ర ప్రదర్శించ లేక పోయింది. యుద్ధ మైదానంలో అన్ని రకాల సఫలత, విజయం ఖాలిద్ బిన్ వలీద్ రజి మరియు వారి మిత్రులు సైనికుల ఉపకారమే అని గొప్పగా చెప్పుకో వచ్చును. కాని ఇట్టి విజయాలు, సఫలీకృతాల వెనుక హజ్రత్ అబూబకర్ రజి వంటి మహా యోధుల ప్రమేయం కూడ ఉందనడంలో ఎలాంటి అనుమానం కూడ లేదు. సామ్రాజ్యాధినేత యొక్క వ్యక్తిగత విశిష్టతలు మరియు వారి ఉన్నతమైన ఆదర్శాలు ప్రభావితం చేయకుండానే ఎంతగొప్ప సైన్యాధ్యక్షుడైన అంతటి నమ్మకంతో, విధేయతతో, స్వచ్ఛతతో, ఏకధాటిగా తన శక్తి ప్రదర్శించలేదని చరిత్ర కూడ సాక్ష్యాన్నిచ్చింది.

వ్యతిరేకులు, తిరుగుబాటు దారులు, ధర్మభ్రష్టుల యుద్ధాల నుండి ప్రారంభమైన ఇరాక్ విజయం అన్ని దశలను దాటుకుంటు ముందుకు వస్తున్న సమయంలో హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజిప్రత్యేక ఆదర్శాన్ని, మంచి వ్యవస్థను, సుస్థిరమైన పాలనను అందించారు. వారు ముస్లిం సమాజాన్ని గొప్ప గొప్ప త్యాగాల కోసం సిద్ధంగా ఉండమని ప్రోత్సహించారు. వారి విజ్ఞత, వివేకతతో నిండియున్న ఆదేశాలు, మార్గదర్శకాలలో కూడ వారి వ్యక్తిత్వపు చాయ ఎంతో గొప్పగా ప్రతి భింభించేది. ఏ మార్గదర్శకుడు కూడ ఇంత కంటే గొప్ప స్థిరత్వమును, పట్టుదలను ఆధారముగా ప్రదర్శించలేదు. మొదటి నుండి చివరి వరకు వారు జారి చేసిన ఆదేశాలలో, నిబంధనలలో, వ్యక్తిగతంగా లేదా ఇతరుల ఒత్తిడికి గురై వాటిని మార్చినట్లుగా ఎక్కడ కూడ ఎలాంటి ఆధారం లభించదు. ఇదే కాకుండా అర్హులైన విధేయుల కార్యదక్షతకై ఉన్నత ప్రామాణికాలను ఏర్పాటు చేయడం కోసం, త్యాగం, అంకిత భావాల స్ఫూర్తిని పెంపొందించడం కోసం హజ్రత్ అబూబకర్ రజి ప్రదర్శించిన నమ్మకం, సద్భావనలకు ఉదాహరణలను ఎక్కడ వెదికినా లభించవు. తన మార్గదర్శకుడి ఆదేశాలను ఆచరణాత్మముగా ప్రదర్శించడానికి అది కూడ తమ మార్గదర్శకుడి సూచనలు, సలహాలు, నడవడిక పాటించడం కోసం అమితమైన విధేయతను, లెక్కచేయని త్యాగస్ఫూర్తిని హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ అక్బర్ రజియల్లాహు తాలా అన్‌హు ప్రదర్శించినటు వంటి అసాధారణ విధముగా ప్రదర్శించుటకు ఏ విధేయుడైన వెనుకాడునా?. సయ్యదినా హజ్రత్ ఖాలిద్ రజిగారి యుద్ధ నైపుణ్యం వారిని ప్రపంచపు అత్యంత వైభవంతులైన సైన్యాధ్యక్షుల క్రమంలో అందరి కంటే ముందుగా నిలుచునట్లు చేసింది. తమ శత్రువులను ఎదుర్కొనుటకు వారు ఏ యుద్ధ విద్యలను అమలు చేశారో వాటిని చూసి సయ్యదినా ఖాలిద్ రజి ఏ ఏ యుద్ధ విధానాలను రూపొందించారో వాటిని రణరంగపు చరిత్రలోనే అమూల్యమైన భాగంగా చెప్పుకోవడం ఉత్తమం అనిపిస్తుంది.

సయ్యదినా ఖాలిద్ రజి సాహసో పేతమైన ఎత్తుగడలను విజయ వంతం చేయుటకు ముసల్మానుల యుద్ధ తంత్రంతో పాటు వారి నిరంతర సైనిక కృషియే ప్రధాన కారకముగా తొడ్పడ్డాయని చెప్పుకోవచ్చును. ఈ రెండు శక్తులనే వాటి చివరి సామర్థ్యంల వరకు సయ్యదినా ఖాలిద్ రజి ప్రయోగించారు. ఇది ఎందుకు సాధ్యమైనదనగా వారు ఎన్నడు కూడ తాను ఏదుర్కొని ఏసమస్యలోకి తన సైన్యాన్ని పంపలేదు. ప్రథమ ఖలీఫా ఇస్లాం చరిత్రలో ఎంత గొప్ప ఉన్నతమైన స్థానం లభించినదో సయ్యదినా ఖాలిద్ రజికు కూడ అత్యుత్తమైన రణతంత్రం గల వీరుడిగా ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్నారు. అన్యదేశాలను జయించడంలో, ప్రపంచ రాజకీయ, ధార్మికతలకు ఒక నూతన రూపాన్ని ఇచ్చుటలో హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి గారి కుడి భుజముగా వ్యవహరించిన వారిలో ప్రప్రథముడు. ఏ విధముగానైతే ప్రతి ముసల్మానుడు హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి గారి రాజకీయ, ఆధ్యాత్మిక మార్గదర్శకంలో మరియు సయ్యదినా ఖాలిద్ రజి సైన్యాధ్యక్షత సహాయంతో ఇరాక్ యొక్క ఒక భాగం నుండి మరొక భాగానికి తూఫాన్ వలే విస్తరించాడో అదే విధముగా మరొక సామ్రాజ్యంపై కూడ అదే విధముగా దాడులు చేస్తూ తూర్పు రోమన్ సామ్రాజ్యం వరకు చేరుకున్నారు.

(సీరత్ సయ్యదినా సిద్ధీఖే అక్బర్ రజి అబూన్నసర్ అనువాదం , పుట 679–681)

మొత్తానికి ఈ కొద్ది భాగం హ్జత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి కాలానికి చెందిన చరిత్ర. మిగిలిన చరిత్రను ఇన్షా అల్లాహ్ తరువాత జుమాలో ప్రస్తావించబడును. నేను ముందుగా తెల్పినట్లుగా కొంచం ఎక్కువ సమయం పట్టింది. ఈ యుద్ధాల పరంపర ఇంతటితో ముగిసింది.


తదుపరి జుమా రోజు నుండి ఇన్షా అల్లాహ్ జమాఅత్ అహ్మదియ్య ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ సభ ప్రారంభం కానున్నది. ఈ జల్సా అన్ని విధాలుగా విజయ వంతం కావడం కోసం, జల్సాలో పాల్గొనే వారి కోసం వారు క్షేమంగా చేరుకోవాలని, క్షేమంగా పాల్గొనాలని అల్లాహ్ తాలా దుఆ చేయండి. అదే విధముగా విధులు నిర్వహించు వారి కోసం కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తఅలా వారికి వారి బాధ్యతలను సరిగా నెరవేర్చు అవకాశాన్ని కల్గించుగాకా!. ఎందుకనగా రెండు సంవత్సరాల తరువాత ఒక విధముగా చెప్పదలచినచో మూడు సంవత్సరాల వ్యత్యాసం తరువాత పెద్ద ఎత్తున జల్సా నిర్వహించబడుతుంది. గత సంవత్సరం నిర్వహించ బడింది కాని కొద్ది స్థాయిలోనే నిర్వహించబడింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో జల్సా నిర్వహించబడుతుంది. కావున సమస్యలు ఎదురుకావచ్చును.

అల్లాహ్ తాలా ఈ సందర్భముగా ఏ విధముగానైన ఏ రూపంలోనైన ఎదురయ్యే సమస్యలన్నింటిని దూరం చేయుగాకా!. (ఆమీన్).

---

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ ఇలా తెల్పిరి. అల్లాహ్ తాలాతో ఏర్పర్చుకునే అనుబంధాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక వ్యాపారి ఉదాహారణ నిచ్చుచు ఇలా తెల్పిరి. ఒక వ్యాపారి తాను ప్రయాణంపై వెళ్ళుచున్నందున తిరుగు ప్రయాణంలో తీసుకొనుట కొరకు తమ పట్టణ న్యాయాధిపతి వద్ద కొంత కాలం కొరకు ఒక పెద్ద మొత్తాన్ని దాచి పెట్టుకొనెను. ప్రయాణం ముగించుకొని వచ్చిన పిదప తన ధనమును అడుగగా ఆ న్యాయాధిపతి ఎలాంటి ధనం లేదని తిరస్కరించెను. ... దాంతో వ్యాపారి ఆందోళన చెందసాగెను. చివరికి ఆ వ్యాపారి చక్రవర్తిని ఆశ్రయించెను. అందుకు ... చక్రవర్తియే అతనికి ఒక సలహా ఇచ్చెను. ఫలాన రోజున నా రథ యాత్ర మరియు ఊరేగింపు కార్యక్రమాలు జరుగును. పట్టణంలో ప్రవేశించే సమయానికి నీవు న్యాయాధిపతి వద్ద నిలచి ఉండుము. ఎందుకనగా రోడ్లపై పెద్ద, పెద్ద అధికారులందరు స్వాగతించుటకు నిలుచుందురు. నేను నీ వద్దకు చేరుకోగానే నీతో నిర్మోహమాటంగా మాట్లడుదును. నీవు కూడ నాతో మిత్రుని వలే ప్రవర్తించుము. నేను చక్రవర్తినని భయపడకుము. ఏదో ఒక మార్గం లభించును. చాలా కాలం నుండి కనిపించడంలేదని నేను నిన్ను ప్రశ్నించెదను. అందుకు సమాధానంగా గత కొద్ది రోజులుగా నేను ప్రయాణంలో ఉన్నాను. ప్రయాణం నుండి రాగానే ఒక వ్యక్తి వద్ద దాచుకొనిన ధనవిషయంలో తగువు జరుగుచున్నది. సాధించుకునే ప్రయత్నంలో ఉన్నాను అని తెల్పుమనెను. అందకు ప్రతి సమాధానంగా నేను న్యాయాధిపతి ముందే ఈ తగువు విషయంలో నన్ను ఆశ్రయించకపోయావా? అని ప్రశ్నించెదనని చక్రవర్తి తెల్పి అందుకు నీవు ఒకవేళ ఇచట పరిష్కారం కానిచో నిన్నే ఆశ్రయించెదనని సమాధానం చెప్పమని సూచించెను. ఆ విధంగా చక్రవర్తి వచ్చిన రోజు వ్యాపారి అలానే నడుచుకొనెను. ప్రశ్నలు, సమాధానాలు ముగిసినవి. న్యాయాధిపతి ఆరోజు చక్రవర్తి ఆహ్వానం కొరకు రోడ్డుపై నిలబడి వారి సంభాషణంతయు వినెను. చక్రవర్తి రథం ఎప్పుడైతే ముందుకు సాగినదో ఆ న్యాయాధిపతి వ్యాపారి వద్దకు వచ్చి ఒక రోజు మీరు నావద్దకు వచ్చిరి. ఏదో ధనం గూర్చి అడిగితిరి. నా జ్ఞాపకశక్తి మందగించినది. కొన్ని చిహ్నములు తెల్పుమనెను. వ్యాపారి ఇంతకు ముందు తెల్పిన చిహ్నములనే మరల తెల్పెను. అప్పుడు అతడు ఆ ధనం నా వద్దనే యున్నది ఇప్పుడే తీసుకొచ్చి ఇచ్చెదననెను.





హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటనలు:

దివి: 1 జులైన సోమవారం 2013

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం నాలుగు గంటల ఇరవై నిమిషాలకు మస్జిద్‌కు చేరుకొని ఫజర్ నమాజ్‌ను చదువించారు. నమాజ్‌ను చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తిరిగి తమ నివాసానికి వెళ్ళిపోయారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యలయపు ఉత్తరములను, నివేధికలను పరిశీలించారు. ఆపై వాటికి అనుకూలమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. వివిధ శాఖలకు చెందిన ఆంశాల విషయంలో మార్గదర్శకాలను జారి చేశారు.

కార్యక్రమము ప్రకారం ఉదయం పది గంటల నలుబై నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయానికి విచ్చేసారు. వివిధ దేశాల నుండి వచ్చినటు వంటి జమాఅత్ సభ్యుల బృందాలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని మర్యాద పూర్వకముగా కలవడానికి వచ్చాయి.

అందరి కంటే ముందుగా బోస్నియా దేశం నుండి వచ్చిన బృందంతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు భేటి అయ్యారు. బోస్నియా దేశం నుండి సుమారు ఇరవై మంది సభ్యులతో ఉన్నటు వంటి ఒక బృందం జల్సా సాలాన జర్మనీలో పాల్గొనుటకు వచ్చింది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ సంవత్సరం ఎన్ని బైఅత్‌లు జరిగాయి అని బోస్నియా దేశపు ముబల్లిఘ్ గారిని అడిగారు. అందుకు వారు ఈ జల్సాలో ఇద్దరు సభ్యులు బైఅత్ చేయు భాగ్యాన్ని పొందారు అని సమాధానం ఇచ్చారు. అందుకు హుజూర్ అన్వర్ గారు సంవత్సరం మొత్తం మీద కేవలం రెండు బైఅత్‌లేనా?. మీకు వెయ్యి మందిని బైఅత్ చేయించే టార్గెట్‌ను తీసుకోవాలి అని అన్నారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు సిస్టర్ ఫెహ్‌రియాను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు: మీరు బోస్నియా దేశానికి అప్పుడప్పుడు వెళ్ళుతూ అక్కడ బస చేయాలి. వారికి మీ సహాయం చాలా అవసరమున్నది. సిస్టర్ ఫెహ్‌రియా బోస్నియా దేశపు అహ్మదియ్య మహిళ. ఎంతో స్వచ్ఛతతో, విధేయతతో వారు సేవలందిస్తుంటారు. లండన్‌లో ఉంటున్నారు. వారు ఎం.టి.ఏ పై వచ్చే హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగాలను, ఇతర కార్యక్రమాలను బోస్నియా బాషలోకి అనువాదం చేస్తుంటారు. అనేక జమాఅత్ పుస్తకాలను వారు అనువాదించు భాగ్యాన్ని మరియు పున:పరిశీలన చేయు భాగ్యాన్ని కూడ పొందారు.

బూస్నియా నుండి వచ్చిన ఒక అహ్మదీయ్య మిత్రుడు " ఇంతకు ముందు ఎన్నడు కూడ ఇంత పెద్ద ఎత్తులో జల్సా నిర్వహించడాన్ని నేను చూడలేదు. ఏ విధముగా ఇంత పెద్ద జల్సా నిర్వాహణకు ఏర్పాట్లు చేశారో అని నేను ఆశ్చర్యపోతున్నాను. ప్రతిదీ ఒక పద్దతిలో కొనసాగుతుంది. ప్రతి ఏర్పాటు చాలా గొప్పగా ఉన్నది. ఎలాంటి తప్పిదంగాని, పొరపాటుగాని లేదు " అని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.

హుజూర్ అన్వర్ అడిగిన ప్రశ్నకు కమాల్ సాహెబ్ అనే ఒక మిత్రుడు తన అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్తపరిచాడు: జల్సా కోసం బయలుదేరడానికి ఒక గంట ముందు నేను గత జల్సా నుండి నేటి జల్సా వరకు నాలో ఎలాంటి మార్పును కల్గించుకున్నాను అని ఆలోచించ సాగాను. కొన్ని ఆంశాలలో సంస్కరించుకున్నాను. ఇంకా చాలా ఆంశాలలను సంస్కరించుకోవలసి ఉన్నది. ప్రయత్నం ద్వారా ఆయా బలహీనతలను దూరం చేసుకోవలసి యున్నది అని గ్రహించాను. ఆ తరువాత ఆ మిత్రుడు తన ఆధ్యాత్మిక ప్రగతి కొరకు దుఆ చేయమని కోరగా అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా! అని దూఆ చేశారు.

ఆ తరువాత ఆ మిత్రడు హుజూర్ అన్వర్‌తో నేను ఒక పద్యాన్ని వ్రాసాను. మీరు అనుమతించినచో నేను ఆ పద్యాన్ని చదివి వినిపిస్తాను అని విన్నవించుకోగా అందుకు హుజూర్ అన్వర్ గారు అనుమతించారు. అప్పుడు ఆ మిత్రుడు బోస్నియా భాషలో ఆ పద్యాన్ని చదివి వినిపించారు.

బోస్నియా పద్యం యొక్క ఉర్దూ అనువాదం:

హుజూర్‌ను చూసిన క్షణం నుండి కలిసిన క్షణం నుండి వారు దేవుని చేత అవతరింపబడ్డారనే విషయంనాపై బహిర్గతమైంది.

ప్రపంచ ముస్లిం దేశాల కొరకు ఇది చాలా తేలికైన మరియు స్పష్టమైన సందేశము. అనగా నేడు ముస్లిం ప్రపంచం మొత్తానికి దేవుని ఖలీఫా ఒకరు ఉన్నారు.

హుజూర్ ముఖము సూర్యుని వలే ప్రకాశిస్తుంది. హుజూర్ చూపు ఒక ఆకర్షనను, ఒక ప్రభావాన్ని కల్గి ఉంటుంది.

హుజూర్ తమ పదాల ద్వారా సంపదను పంచుతుంటారు. ఈ సంపదను పొందు అర్హత గలవారు వచ్చి ఈ సంపదను తీసుకవెళ్ళండి.

హుజూర్‌ను కలవడం ఒక గొప్ప సంతోషం. ఇంతకు మించిన సంతోషం ఈ ప్రపంచంలో మరెక్కడ దొరుకదు.

హుజూర్‌ను కలవడం ఒక గొప్ప అనుగ్రహం. ఎవరు హుజూర్ ను కలిసిన వారు ఆ భేటి సమయం ఎప్పుడు ముగిసిపోకూడదు అని ఆకాంక్షిస్తుంటారు.

నేను హుజూర్ కొరకు దుఆలు చేస్తున్నాను. అల్లాహ్ తాలా హుజూర్‌కు సహాయం అందించుగాకా!, అల్లాహ్ తాలా హుజూర్‌కు ఆరోగ్యవంతమైన ఎక్కువ ఆయుష్షును ప్రసాదించుగాకా!.

నేను హుజూర్‌ను అభిమానిస్తున్నాను. నేను హుజూర్‌కు తోడుగా ఉంటాను.

ఇతరుల కొరకు నేను ఇచ్చే సందేశమేమనగా అహ్మదియ్యత్‌ను స్వీకరించండి. ఇదే అన్నింటిని మించిన గొప్ప సంపద.

కమాల్ సాహెబ్ గారి శ్రీమతి హుజూర్ అన్వర్ గారితో ఇలా విన్నవించుకున్నది. కొన్ని రోజుల క్రితం మా తల్లిగారు మృతి చెందారు. కాని జల్సాలో పాల్గొని హుజూర్ అన్వర్ గారిని కలవాలనే తపనతో నేను జల్సాకు వచ్చాను అని చెప్పారు. హుజూర్ గారు ఆ సభ్యురాలి అభ్యర్థన మెరకు వారి తల్లి కొరకు దుఆ చేశారు.

సమయు ఎస్‌బి అనే మరొక మిత్రుడు ఈ విధముగా విన్నవించుకున్నాడు. నేను కూడ అహ్మదీయుడిని కాని జమాఅత్‌లో నేను ఆధ్యాత్మిక పరంగా అందరి కంటే బలహీనుడిగా భావించుకుంటున్నాను. కావున మీరు నా కోసం దుఆలు చేయండి. ఎందుకనగా జల్సా ప్రభావం నాపై ఎక్కువ రోజులు ఉండదు. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు ఇలా అన్నారు: ఈ ఆంశాన్ని గూర్చి నేను జుమా ప్రసంగంలో కూడ తెలిపాను. అందుకే జల్సాలో పదే పదే పాల్గొనవలెను. అప్పుడే మీలో ఒక మార్పు కల్గుతుంది. దుఆలు మరియు ఇస్తిగ్ఫార్‌లు చేస్తుండాలి.

ఆ తరువాత మరొక మిత్రుడు నజీర్ గారు ఇలా విన్నవించుకున్నారు: నేను గత 10 సంవత్సరాల నుండి జమాఅత్‌లో ఉంటున్నాను. కాని నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొనుటకు వచ్చాను. ఏర్పాట్లు మరియు కార్యక్రమాలన్నియు చాలా బాగున్నాయి. ఇంతకు ముందు నేను జల్సాలను ఎం.టి.ఏ ద్వారా చూసేవాడిని కాని ఇప్పుడు నేను నా కన్నులతో ప్రత్యక్షముగా వీక్షిస్తున్నాను. ఒక మధురానుభూతిని ఆస్వాదిస్తున్నాను.

తమ తల్లిదండ్రులతో కలిసి జల్సాలో పాల్గొన్న ఒక బాలిక ఇలా విన్నవించు కున్నది. ముందుగా ఆ బాలిక హుజూర్ అన్వర్ గారికి సలాములు తెలిపారు. ఆ తరువాత ముచ్చటిస్తూ ఏడ్వసాగింది. పైగా కన్నులలో నుండి కన్నీరు కారసాగాయి. ఆ దు:ఖం వలన మాట్లాడలేక పోయింది. అప్పుడు హుజూర్ అన్వర్ గారు ఆ బాలికలను ఉద్దేశించి ఈమే చాలా ఉద్వేగస్తురాలు అని అన్నారు.

మరొక బోస్నియన్ అహ్మదియ్య మిత్రుడు నదీమ్ గారు ఇలా తెలిపారు. నేను చాలా కాలం నుండి జమాఅత్‌తో అనుబంధాన్ని కల్గియున్నాను. నేను బూస్నీయాకు వచ్చినప్పుడు జమాఅత్ సెంటర్‌కు వెళ్ళినప్పుడు విశ్వాస ప్రభావానికి ప్రభావితుడిని అవుతుంటాను. కాని మరల నేను మా ప్రాంతమైన సర్బియాకు తిరిగి వెళ్ళినచో అక్కడ జరుగే వర్గ పోరాటాలు మరియు తగాదలను చూసినచో మనస్సులో నిస్సందేహంగా జమాఅత్ వ్యవస్థ మరియు సందేశం వైపు వెళ్ళాలి

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 22 SEP 2022 Issue No. 38.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

అని అనిపిస్తుంది. ప్రత్యేకించి అహ్మదియ్యత్ వైపు ఆకర్షితుడిని అవడానికి గల కారణం హుజూర్ అన్వర్ గారి శుభప్రదమైన వ్యక్తిత్వం. జల్సాలో పాల్గొన్న తరువాత ఇక్కడి పరిస్థితులను పరిసరాలను చూసిన తరువాత త్వరలో అహ్మదియ్యత్‌ను స్వీకరించాలని నిశ్చయించుకున్నాను. మొత్తానికి ఈ మిత్రుడు జల్సా మూడవ రోజున బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. భేటి కార్యక్రమంలో ఆ మిత్రుడు హుజూర్ అఖ్దస్‌తో ఇలా అన్నారు. మా నగరమైన నోవిపారలో అహ్మదీయులు లేరు కావున నేను అక్కడికి వెళ్ళినచో నాకు అహ్మదియ్యా సమాజం నుండి దూరంగా ఉంటున్నాను అనే భావన కల్గుతుంది. అందుకు హుజూర్ అన్వర్ గారు ఆ నూతన అహ్మదీయునితో ఇలా అన్నారు. మీరు అక్కడ జమాఅత్‌ను గూర్చి ప్రచారం చేయండి. ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా ప్రజలను అహ్మదీయులుగా తీర్చుదిద్దండి.

బూస్నీయా నుండి వచ్చిన మరొక మిత్రుడు అడ్మీర్ గారు ఇలా విన్నవించు కున్నారు. జమాఅత్‌ను గూర్చి తెలియడానికి ముందు నేను అన్ని రకాల పాపాలలో, చెడులలో చిక్కుకున్నాను. కాని ఇక్కడి జల్సాలోపాల్గొన్న తరువాత నా మనస్సుకు ఒక సంతృప్తి లభించింది. ఇక నుండి నా మనస్సు ఒక పవిత్రమైన జీవితాన్ని ఇస్లామీయ బోధనలకు అనుకూలంగా జీవించాలని కోరుకుంటున్నది. జల్సాలో పాల్గొన్న తరువాత ఈ జల్సాను కన్నులతో వీక్షించిన తరువాత ప్రత్యేకించి హుజూర్ అఖ్దస్‌ను చూసిన తరువాత ఒక ఆశ్చర్యకరమైన మార్పును ఆశిస్తుంది. కావున ఈ జమాఅతే ఇస్లాం యొక్క సరియైన బోధనలను నేర్పునట్టి జమాఅత్ అని నిశ్చయించుకున్నాను అని అన్నారు. ఆ తరువాత వారు కూడ జల్సా యొక్క మూడవ రోజున సామూహిక బైఅత్ కార్యక్రమములో పాల్గొను భాగ్యమును పొందారు.

ఆ తరువాత మరొక మహిళ తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెల్పింది. ఈ మహిళ మొదటి సారిగా జల్సాలో పాల్గొన్నది. తమ అభిప్రాయాన్ని వివరిస్తూ ఇలా అన్నారు. జల్సా ఏర్పాట్లన్నియు చాలా గొప్పగా ఉన్నాయి. జల్సా కూడ చాలా బాగ ఉన్నది. మేము హుజూర్ అన్వర్ గారి ప్రసంగాలన్నింటిని విన్నాము. హుజూర్ గారి మాటలు మా మనస్సుపై చాలా ప్రభావాన్ని చూపాయి.

మరొక మహిళ సభ్యురాలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ ఇలా అన్నారు: నేను హుజూర్ అన్వర్‌ను అభిమానిస్తున్నాను. అందుకే జల్సాలో పాల్గొనుటకు వచ్చాను. హుజూర్ అన్వర్ గారి ప్రసంగాలన్నింటిని విన్నాము. ఆ ప్రసంగాలు మా విశ్వాసశక్తిని పెంచాయి. మరల వారు ఇలా అన్నారు. నాకు కొన్ని వ్యక్తిగత సమస్యలున్నాయి. నా కోసం దుఆలు చేయండి. అందుకు హుజూర్ అన్వర్ గారు అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!, అల్లాహ్ మీ సమస్యలన్నింటిని దూరం చేయుగాకా! అని దుఆ చేశారు.

మరొక నూతన అహ్మదీయ్యా సభ్యురాలు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వివరించారు: బోస్నియాలోని మస్జిద్‌కు నేను వచ్చిన ప్రతిసారి నా విశ్వాసం పెరుగుతూనే ఉంటుంది. కాని నేను మరల మా గ్రామం సర్బియాకు వెళ్ళినచో ఆ విశ్వాసంలో తగ్గుదలను చూస్తాను. అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా అన్నారు: అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!, మీ ప్రాంతంలో కూడ జమాఅత్ స్థిరపడును గాకా!, అహ్మదీయులు అధికులు అవుదురు గాకా!.

ఆ తరువాత సిస్టర్ ఫెహ్‌రియా గారు ఇలా విన్నవించుకున్నారు. ప్రస్తుతం బోస్నియా దేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు చాలా దుర్భరముగా ఉన్నాయి. కావున మా పరిస్థితులు బాగుపడాలి అని హుజూర్ దుఆ చేయండి అని కోరినారు. అందుకు హుజూర్ అన్వర్ గారు అల్లాహ్ తాలా అందరిపై తన అనుగ్రహాన్ని కురిపించుగాకా!, అన్ని చోట్ల ప్రపంచ పరిస్థితులు ఇలాగే ఉన్నాయి. తక్కువ అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితి చాలా ధీనంగా ఉన్నది. కావున అల్లాహ్ తాలా నాయకులకు బుద్ధిని ప్రసాదించుగాకా!.

ఆ తరువాత ఒక విద్యార్థి ఎమీనా హాజి బులిచ్ ఇలా విన్నవించు కున్నారు. సారజేవో యూనివర్సిటీ నుండి నేను ఆంగ్ల భాషలో బి.ఏ చదువుచున్నాను. నాదొక ప్రశ్న: బోస్నియా దేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు చాలా ధీనంగా ఉన్నందున మేము మరొక దేశానికి వలస వెళ్ళడం సబబుగానే ఉంటుందా? అని అడిగారు.

అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చారు: మీకు సమస్యల దృష్ట్యా మీరు అక్కడే ఉండండి. మీ దేశ ఉన్నతి కొరకు మీ వంతుగా ప్రయత్నించండి. ఒకవేళ మీరు దేశాన్ని విడిచి పెట్టి వెళ్ళినచో ఆ ఖాళిని ఎవరు పూరించగలరు. ఆయా పరిస్థితులను ఎవరు ఎదుర్కొనగలరు. అందుకే మీరు దేశంలోనే ఉంటూ దేశ ఉన్నతికి, అభివృద్ధి కొరకు కృషి చేయండి. బాధ్యతగల వారిగా, మేధవుల స్థానాన్ని మీరు పూరించండి.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా మిమ్ములను కరుణించుగాకా!, బోస్నియా దేశాన్ని కూడ కరుణించుగాకా!, బూస్నీయా దేశ వాసులందరిని కరుణించుగాకా!.

చివరిలో అహ్మదియ్యా ప్రచారంను పొందుతున్న అసద్ సాహెబ్ అనే ఒక మిత్రుడు ఇలా విన్నవించుకున్నాడు. నేను చాలా సంవత్సరాలుగా జమాఅత్‌తో సంప్రదింపులు జరుపుతున్నాను. నా తండ్రి కూడ అహ్మదీయుడే. జమాఅత్‌తో నాకు చాలా మంచి అనుబంధం ఏర్పడింది. అప్పుడు బూస్నీయా దేశపు ముబల్లిఘ్ గారు ఆ మిత్రుడిని గూర్చి తెలియజేస్తూ ఇలా అన్నారు. వీరి తండ్రిగారు పదే పదే ఒక విషయాన్ని గుర్తుచేసేవారు. వారు బాల్యంలో ఉండగా ఒక ధార్మిక వేత్త వారితో ముసల్మానులు ఐక్యతను కోల్పోయినప్పుడు, నలువైపుల నుండి ముసల్మానులకు ఓటమి లభిస్తున్నప్పుడు ఆ కాలంలో ఇమాం మహ్ది అవతరించును , ఆ ఇమాం గారి జమాఅత్ సందేశం ఈ దేశంలో కూడ వ్యాపించును, మౌల్వీలు వారిని తీవ్రముగా వ్యతిరేకిస్తారు, కాని చివరికి ఈ జమాఅత్‌యే విజయాన్ని సాధిస్తుంది అని చెప్పినట్లుగా గుర్తుచేసేవారు.

అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా అన్నారు: ఇన్షా అల్లాహ్ . మరల ఇలా అన్నారు. ఈ విషయాలన్నియు అసద్ గారి కొరకు సంకేతాలు. కావున ఇకనైన వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించాలి. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: మీ తండ్రిగారు చెప్పినట్లుగానే నేటి పరిస్థితులు ఉన్నాయి. కావున ఇప్పుడు విశ్వసించడం తప్ప మరో మార్గం లేదు.

చివరిలో హుజూర్ అన్వర్ గారితో ఆ బృంద సభ్యులు ఈ విధముగా విన్నవించుకున్నారు: హుజూర్ మా కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా మమ్ములను ప్రేమించుగాకా!, అల్లాహ్ తాలాను కూడ మేము ప్రేమించుదుము గాకా !. అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా అన్నారు. అల్లాహ్ తాలా మీ విశ్వాసంను, మీ స్వచ్ఛతను పెంచును గాకా!. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు మీతో ఉండును గాకా!.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు బోస్నీయాకు చెందిన వఖ్ఫే నౌ బోస్నియన్ బలుడు అజీజం షొహైబ్ హాజి బోలిచ్‌ను ప్రేమతో దగ్గరకు పిలుచుకొని బహుమానాలను ఇచ్చారు. ఆ తరువాత సభ్యులందరు తమ ప్రియతమ ఖలాఫాతో చేతులు కలిపారు. ఆపై బృంద సభ్యులందరు వివిధ గ్రూపులుగా, కుటుంబాలుగా తమ ప్రియతమ ఖలీఫా గారితో ఫోటోలు దిగే భాగ్యాన్ని కూడ పొందారు.

బోస్నియాకు చెందిన ఈ బృందం హుజూర్ అన్వర్ గారితో 11:15 నిమిషాల వరకు సమావేశమయ్యారు.

(తదుపరి సంచికలో మిగితా భాగం)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz